
నేటి దినపత్రిక
# సూర్య
ఉత్తరాంధ్ర
ఆదివారం 16-2-2025 పేజీలు 10
www.suryaa.com
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం శ్రీకాకుళం


## మౌలిక వసతుల కల్పనలో సమిష్టిగా పనిచేయాలి

### 'గ్రేటర్' ఉన్నతాధికారులతో జరిగిన సమీక్షలో విశాఖ జిల్లా కలెక్టర్, జీవీఎంసీ కమిషనర్ డా.ఎమ్ఎన్.హరేంధిర ప్రసాద్



**విశాఖపట్నం, ఫిబ్రవరి 15, మేజర్‌న్యూస్**

విశాఖ నగర ప్రజలకు మౌలిక వసతుల కల్పనలో అధికారులు సమిష్టిగా పనిచేయాలని విశాఖ జిల్లా కలెక్టర్, జీవీఎంసీ ఇన్‌చార్జ్ కమిషనర్ డా.ఎమ్ఎన్.హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో తన చాంబర్లో జీవీఎంసీ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నగరంలో ఇంటింటి నుండి శతశాతం విభజించిన వ్యర్థాల సేకరణ జరగాలని, నగరంలో డ్రైనేజీలలో ఎక్కువగా వ్యర్థాలు (డ్రైనేజ్ వల్నరబుల్ పాయింట్స్) వేస్తున్న ప్రదేశాలను గుర్తించి పరిశుభ్రత చర్య చేపట్టాలని, అలాగే వ్యర్థాలు వేసే వారిని గమనించి వారి వద్ద నుండి అపరాధ రుసుములను వసూలు చేయాలని , బహిరంగ ప్రదేశాలలో అధికంగా వ్యర్థాలు వేస్తున్న ప్రదేశాలను (గార్బేజ్ వల్నరబుల్ పాయింట్స్) గుర్తించి పరిశుభ్రతా చర్యలను సచివాలయ శానిటేషన్ కార్యదర్శులు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. స్టీల్ ప్లాంట్ ప్రాంతంలో పారిశుద్ధ్య పనులు నిర్వహించుకునేలా , దోమలు వృద్ధి చెందకుండా పరిశుభ్రత చర్యలు చేపట్టేలా స్టీల్ ప్లాంట్ యాజమాన్యానికి తెలియపరిచి చర్యలు చేపట్టాలని, సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ వ్యాధులు ప్రబలకుండా , మలేరియా, డెంగ్యూ వ్యాధులు ప్రజలకు సంభవించకుండా నిత్యం అవసరమగు ప్రాంతాలలో ఫాగింగ్, స్ప్రేయింగ్ మొదలైన చర్యలు తీసుకోవాలని జీవీఎంసీ ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురికాకుండా ప్లానింగ్ కార్యదర్శులు, వీఆర్వోలు, జోన్ల కమిషనర్లు సంయుక్తంగా ప్రత్యేక స్పెషల్ డ్రైవ్ నిర్వహించి నిత్యం పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురైతే సంబంధిత ప్లానింగ్ కార్యదర్శులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బీచ్ రోడ్డులోని విశ్వప్రియ ఫంక్షన్ హాల్ ఎదురుగా ఉన్న ఖాళీ స్థలాన్ని నగరంలో గల డెబ్రిస్ తో కప్పి వేసి విస్తరణ చేసేందుకు చర్యలు చేపట్టాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. మురుగు కాలువల గుండా వెళ్లే తాగునీటి పైపులను గుర్తించి తాగునీరు కలుషితం కాకుండా చూడాలని,నిత్యం ప్రజలకు మిగతా 2లో

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

### రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు -ప్రజా దర్బార్లో వినతుల వెల్లువ



**కోటబొమ్మాళి, ఫిబ్రవరి 15, మేజర్‌న్యూస్:**

ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. శనివారం ఆయన స్థానిక టీడీపీ కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించగా, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని వినత పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వీకరించే ప్రతి వినతను పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకుంటామని ప్రజలకు వివరించారు. అలాగే విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేయాలని పలువురు రైతులు మంత్రికి కోరగా త్వరలో రైతులకు విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేయడం జరుగుతుందని రైతులకు చెప్పారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకులుగా పనిచేస్తున్న తమకు ఉద్యోగ బద్రత కల్పించాలని అసోషియేషన్ ప్రతినిధులు మంత్రి అచ్చెన్నాయుడును కోరారు, పలు గ్రామాలకు వైద్య సదుపాయాలు కల్పించాలని మంత్రిని కోరారు. గ్రామ మత్స్య సహాయకులుగా పనిచేస్తున్న తమకు పదోన్నతులు కల్పించాలని కోరారు. ఎన్టీఆర్ వైద్య సేవల్లో విధులు నిర్వహిస్తున్న తమకు కనీస వేతనం అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు మాజీ శాసన సభ్యులు కలమట వెంకటరమణ, నాలుగు మండలలా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే నందిగాం మండలం బోరుభద్ర పంచాయతీ కంచివూరు గ్రామానికి స్మశానవాటికకలు సీసీరోడ్డు, వీధుల్లో డ్రైనేజీలు నిర్మించటంతో గ్రామస్థులు స్థానిక టీడీపీ కార్యాలయంకు వచ్చి మంత్రి అచ్చెన్నాయుడుకు అభినందనలు తెలిపారు.

# శుభ్రమైన జిల్లాగా తయారు చేద్దాం

### మూడు రకాల చెత్తలను వేరుచేయాలి -జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ప్రజలకు పిలుపు



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 15, మేజర్‌న్యూస్:**

మూడు రకాల చెత్తలను జిల్లా ప్రజలు వేరు చేయాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. స్వచ్చాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమం కింద శుభ్రం చేసే పనిలో భాగంగా ప్రతీ నెల మూడవ శనివారం నిర్వహించే కార్యక్రమంలో కలెక్టర్ బంగళాలో శనివారం ఆయన తడి, పొడి, హానికరమైన చెత్తలను ఆయన వేరు చేసి మున్సిపల్ కార్పొరేషన్ వాహనంలో వేశారు. కలెక్టర్ బంగళాలో పనిచేసే సిబ్బందికి తడి, పొడి, హానికరమైన చెత్తలపై ఆయన అవగాహన కల్పించారు. ఏ ఏ చెత్త ఏ డస్ట్బిన్ లో వేయాలో అక్కడ పనిచేసే సిబ్బందికి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీ, గ్రామ పంచాయతీల్లో నివశిస్తున్న ప్రజలు మీ మీ గృహాలలో వినియోగించే వస్తులలో పనికిరాని చెత్త తీసివేసినపుడు తడి, పొడి, హానికరమైన చెత్తలను వేరు చేసి సంబంధిత డస్ట్బిన్ లలో వేసి శానిటరీ సిబ్బంది ఇంటింటికి వచ్చినపుడు అందజేయాలని కోరారు. తడి, పొడి చెత్తలను వేరు చేస్తేనే ప్రాసెసింగ్ చేయొచ్చన్నారు. తడి చెత్త నుండి ఎరువులు తయారు చేయడం, కంపోస్టు, వర్మీ కంపోస్టు తయారు చేయడం, పొడి చెత్త రీ సైక్లింగ్ పంపిస్తామని చెప్పారు. హాని కరమైన చెత్త అంటే డైపర్స్, శానిటరీ నాప్కిన్స్, మెడిసిన్స్, గాజు, తదితరమైనవి హానికరమైనవని తెలిపారు. హానికరమైన చెత్తను రెడ్ కలర్ డస్ట్బిన్ లో వేయాలని కోరారు. కార్పొరేషన్ లో ఉండే ప్రాసెసింగ్ ప్లాంట్స్, గ్రామాల్లో ఉన్న సోలిడ్ వెల్త్ ప్రాసెసింగ్ సెంటర్ అక్కడ చెత్తను మిగతా 2లో

## కౌలు కార్డు కలిగిన ప్రతి రైతుకు ఋణం ఇవ్వడమే లక్ష్యం

### విజయనగరం జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్

**విజయనగరం బ్యూరో, ఫిబ్రవరి 15, మేజర్‌న్యూస్**



జిల్లాలో కౌలు కార్డు కలిగిన ప్రతి కౌలు రైతుకు రుణాలు మంజూరు చేయించే లక్ష్యంతో ఫిబ్రవరి 11 నుంచి 14వ తేదీ వరకు నాలుగు రోజులపాటు ప్రత్యేక క్యాంపెయిన్ నిర్వహించామని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ వెల్లడించారు. ఈ స్పెషల్ క్యాంపెయిన్ ద్వారా 462 మంది కౌలు రైతులను రుణాల మంజూరుకు బ్యాంకుల వద్దకు తీసుకువెళ్లి 126 మంది రైతులకు రూ.50.92 లక్షల రుణాలు మంజూరు చేయించడం జరిగిందన్నారు. జిల్లాలో ఈ ఏడాది ఇప్పటివరకు 1379 మంది కౌలు రైతులకు పంటరుణాలుగా రూ.701.47 లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. కౌలు రైతులకు రుణాల మంజూరుకు సంబంధించి రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమితి దృష్టికి తీసుకువెళ్లడంతో రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమితి నుంచి జిల్లాలోని బ్యాంకుల కంట్రోలర్లకు కౌలు రైతులకు రుణాలు మంజూరు చేయాలంటూ ఆదేశాలు వచ్చాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ మేరకు కౌలు రైతులను వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బ్యాంకుల వద్దకు తీసుకువెళ్లి రుణాలు మంజూరు చేయించేందుకు ప్రత్యేక క్యాంపెయిన్ చేపట్టామని కలెక్టర్ వెల్లడించారు. స్పెషల్ క్యాంపెయిన్ లో భాగంగా ఏపి గ్రామీణ వికాస్ బ్యాంకు 111 మందికి రూ.44.82 లక్షలు, యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా 8 మందికి రూ.3.1 లక్షలు, మిగతా 2లో

## పదవ తరగతిలో శత శాతం ఉత్తీర్ణతే లక్ష్యం

### పార్వతీపురం జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్

**పార్వతీపురం, ఫిబ్రవరి 15, మేజర్‌న్యూస్**

జిల్లాలో పదవ తరగతి చదివే విద్యార్థులందరూ శత శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులకు దిశా నిర్దేశం చేశారు. కొందరు విద్యార్థులు కొన్ని సబ్జెక్టుల్లో వెనుకబడి ఉన్నట్లు గురువారం నిర్వహించిన పల్లెనిద్రలో గమనించడం జరిగిందని అన్నారు. అటువంటి వారందరూ సబ్జెక్టుపై మంచి పట్టు సాధించేలా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థులందరూ ఒకేలా ఉండరని, వారికి అర్థమయ్యే రీతిలో పాఠాలను బోధించాలని కలెక్టర్ ఉద్బోదించారు. క్లస్టర్ ఉపాధ్యాయు లతో పార్వతీపురం మండలం కొత్త వలసలోని కొత్త పోలమ్మ పురపాలక మిగతా 2లో



## స్టేషన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### పార్వతీపురం జిల్లా ఎస్ పి ఎస్ వి. మాధవ్ రెడ్డి

**పార్వతీపురం, ఫిబ్రవరి 15, మేజర్‌న్యూస్**

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా ఎస్ పి ఎస్ వి మాధవ్ రెడ్డి అన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీస్ అధికారులు సిబ్బంది అందరూ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొని స్టేషన్,చుట్టుపక్కల పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి.పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవరెడ్డి,ఐపీఎస్ దేశంలోనే అత్యంత పరిశుభ్ర రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ని తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ కార్యక్రమం ప్రారంభించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ప్రతినెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సూచించింది. రాష్ట్ర మిగతా 2లో



## వైద్య విద్యార్థులు భావితరాలకు ఆదర్శం కావాలి

### అల్లూరి జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్



**పాడేరు, ఫిబ్రవరి 15, మేజర్‌న్యూస్**

ప్రథమ సంవత్సరం వైద్య విద్యార్థులు భావితరాల విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ స్పష్టం చేసారు. విద్యతో పాటు సామాజకి సేవా కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. జిల్లా కలెక్టర్ శనివారం స్థానిక ప్రభుత్వ మెడికల్ కళాశాలను సందర్శించారు. అనాటమీ విభాగంలోని బయోకెమిస్ట్రీ, హిస్టోలజీ ల్యాబ్, బోధనా తరగతి గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా వైద్య విద్యార్థులతో మాట్లాడుతూ సామాజిక సేవా క్లబ్, సాంస్కృతి మిగతా 2లో

# తల్లి జన్మనిస్తే.. హెల్మెట్ పునర్జన్మనిస్తుంది..

### హెల్మెట్ ప్రతీ ఒక్కరూ ధరించి సురక్షితంగా గమ్యం చేరండి :జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా

**అనకాపల్లి, ఫిబ్రవరి 15, మేజర్‌న్యూస్:**

హెల్మెట్ ధారణ పై ప్రజల్లో అవగాహన పెంచేందుకు జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో అనకాపల్లి పట్టణంలో శనివారం బైకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా రింగ్ రోడ్డు జంక్షన్ వద్ద మాట్లాడుతూ గత నెల 16 వ తేదీ నుండీ ఈనెల 15 వరకు జిల్లాలో పోలీసు, ఆర్టీఏ, రెవెన్యూ యంత్రాంగంతో కలిసి రోడ్డు భద్రతా మాసోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు- 2025లో భాగంగా రోడ్డు సేఫ్టీపై వివిధ రూపాలలో ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలో సుమారు 94 కిలో మీటర్లు దాకా జాతీయ, 368 కిలోమీటర్లు రాష్ట్ర రహదారులు ఉన్నాయని, ఇదే స్థాయిలో రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. గత ఏడాది జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదాలలో 313 మంది వరకు చనిపోయారని, 734 మంది వరకు గాయాలపాలయ్యారన్నారు. ఇందులో 36 శాతం ద్విచక్ర వాహనాల రోడ్డు ప్రమాదాలు ఉన్నాయని, హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడిపిన వారే అధికంగా రోడ్డు ప్రమాదాలకు గురై అర్ధాంతరంగా చనిపోవడం, క్షతగాత్రులుగా మిగలడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో నాణ్యమైన హెల్మెట్ ధరించడం వల్ల కలిగే ఉపయోగాల గురించి, హెల్మెట్ ధరించకపోవడం వల్ల కలిగే అనర్థాల గురించి ప్రజలకు అవగాహన కలిగించేందుకు అనకాపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఎం.వెంకటనారాయణ ఆధ్వర్యంలో హెల్మెట్ ధరించి మిగతా 2లో



# కౌలు కార్డు కలిగిన ప్రతి రైతుకు రుణం ఇవ్వడమే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

ఎస్.బి.ఐ. ద్వారా నలుగురికి రూ.2 లక్షలు, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు ముగ్గురకు రూ.1 లక్ష మంజూరు చేశాయన్నారు. జిల్లాలో ఈ ఏడాది యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా ద్వారా 361 మందికి, ఏపి గ్రామీణ వికాస్ బ్యాంకు ద్వారా 494 మందికి, స్టేట్ బ్యాంకు ద్వారా 318 మందికి, జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ద్వారా 91 మందికి, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు ద్వారా 54 మందికి, రైతు సేవాసహకార సంఘం, పోలిపల్లి ద్వారా 32 మందికి, కెనరా బ్యాంకు ద్వారా 14 మందికి, ఇండియన్ బ్యాంకు ద్వారా ఐదుగురికి, పంజాబ్ నేషనల్ బ్యాంకు ద్వారా ఇద్దరికి రుణాలు మంజూరు చేయడం జరిగిందన్నారు.

# మౌలిక వసతుల కల్పనలో సమిష్టిగా పనిచేయాలి

(మొదటి పేజీ తరువాయి)

అందించే తాగునీరును శతశాతం అందేలా చర్యలు చేపట్టాలని, నగరంలో భూగర్భ మురుగునీటి కనెక్షన్లను గృహ యజమానులు తీసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రధాన కాలువలు భూగర్భ డ్రైనేజీలోని అడ్డంకులను గుర్తించి మురుగునీరు పొంగిపొర్లకొండ కాలువలలోని పూడికలను ఎప్పటికప్పుడు తొలగించాలని జీవీఎంసీ ప్రధాన ఇంజనీరును ఆదేశిం చారు. ప్రజలకు కల్పించవలసిన మౌలిక సదుపాయాల లో భాగంగా వీధి దీపాలు, తాగునీరు, పారిశుధ్య నిర్వహణ పనులు చేపట్టాలని జోనల్ కమిషనర్లకు కలెక్టర్ ఆదేశించారు. ప్రజలు, ప్రజాప్రతినిధుల నుండి, సోషల్ మీడియా, సిటీ ఆపరేషన్ సెంటర్ ద్వారా వచ్చిన ఫిర్యాదు లను నిర్ణీత సమయంలో పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని ఆయా శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. మార్చి 31వ తేదీ నాటికి రావలసివున్న 100 కోట్ల పన్నులను వసూలు చేయాలని డిసిఆర్ శ్రీనివాస్‌ను ఆదేశించారు. అన్న క్యాంటీన్ లను నిత్యం పరిశీలిస్తూ పేదలకు అందించే ఆహారం నాణ్యత, పరిశుభ్రత, మౌలిక సదుపాయాలు మొదలైనవి సక్రమంగా ఉండేలా చూడాలని ప్రాజెక్ట్ డైరెక్టర్ యుసిడి పీఎం సత్యవేణిని ఆదేశించారు. అన్ని వార్డులలో నిత్యం జోనల్ కమిషనర్లు పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ ఆదేశించారు.

# తల్లి జన్మనిస్తే.. హెల్మెట్ పునర్జన్మనిస్తుంది..



(మొదటి పేజీ తరువాయి)

ఈ ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వారికి రక్షణ కవచంలా హెల్మెట్ ఉంటుందన్నారు. దీంతో పాటు ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మైనర్లు వాహనాలు నడపరాదని, అతివేగం, ట్రిపుల్ రైడింగ్, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదని తెలిపారు. రోడ్డుపై వెళ్తున్న వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలని, ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా సీ.ఎం.ఆర్ షాపింగ్ మాల్, సాగర్ సిమెంట్ వారి సి.ఎస్.ఆర్ నిధుల ద్వారా 75 స్టాపర్ బోర్డులను జిల్లా ఎస్పీ చేతుల మీదుగా ట్రాఫిక్ పోలీసులకు అందజేశారు. అనకాపల్లి ట్రాఫిక్ పోలీసులకు హొండా షోరూం కంపెనీ వారి సి.ఎస్.ఆర్ నిధుల నుండి 30 హెల్మెట్లు జిల్లా ఎస్పీ చేతుల మీదుగా అందజేశారు.

### ఎస్పీ నేతృత్వంలో భారీ బైకు ర్యాలీ.

జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా నేతృత్వంలో అనకాపల్లి పట్టణంలో హెల్మెట్ ర్యాలీ జరిగింది. సి.ఐలు, ఎస్సైలు, ఆర్టిఏ అధికారులు, సిబ్బంది హెల్మెట్లు ధరించి రింగ్ రోడ్డు జంక్షన్ నుండి నాలుగు రోడ్ల జంక్షన్ మీదుగా డీఎస్పీ ఆఫీస్ కు చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎం.దేవ ప్రసాద్, ఆర్టీవో జి.మనోహర్, ఎస్.బి డీఎస్పీ బి.అప్పారావు, అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ ఎం.శ్రావణి, ట్రైనీ డీఎస్పీ ఎం.వి.కె. చైతన్య, ఇన్స్పెక్టర్లు ఎస్.లక్ష్మణమూర్తి, ఎం.వెంకట నారాయణ, టీ.వీ.విజయ్ కుమార్, జి.అశోక్ కుమార్, ఏ.స్వామి నాయుడు, ఎస్సైలు శేఖరం, సత్యనారాయణ, ఈశ్వరరావు, సంతోష్ కుమార్, రవికుమార్, వెంకటేశ్వరరావు, అర్జునరావు ఇతర ఆర్టిఏ అధికారులు, అనకాపల్లి టౌన్, ట్రాఫిక్ సిబ్బంది, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శుభ్రమైన జిల్లాగా తయారు చేద్దాం

(మొదటి పేజీ తరువాయి)

వేరుచేసి ఎరువులు తయారు చేస్తారని పేర్కొన్నారు. ప్రతీ ఒక్క ఇంటిలో సాధ్యమైనంత వరకు హెూం కంపోస్టు చేయాలనే సూచనలు ఉన్నట్లు చెప్పారు. ఇప్పటికే ఈ ప్రాసెస్ జరుగుతోందని, ప్రజలు మరింత అవగాహన పెంచుకొని ఈ కార్యక్రమం లక్ష్యాన్ని చేరుకుందామన్నారు. ఈ కార్యక్రమం కింది ఉపాధి హామీ నుండి హెూం కంపోస్టులు, కమ్యూనిటీ కంపోస్టు పిట్స్ కట్టడం శానిటేషన్లో ఒక భాగమని తెలిపారు. జిల్లా అధికారులతో పాటు జిల్లా ప్రజలు శానిటేషన్ వైపు ఒక అడుగు ముందుకు వేస్తే పరిశుభ్రమైన జిల్లాగా తయారు చేసుకోవచ్చున్నారు. భవిష్యత్ తరానికి నీటి, గాలి, మట్టి కలుషితం లేకుండా కాపాడుకోవడానికి దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ పివివిడి ప్రసాదరావు, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

# వైద్య విద్యార్థులు భావితరాలకు ఆదర్శం కావాలి



(మొదటి పేజీ తరువాయి)

కార్యక్రమాల క్లబ్, డ్రాయింగ్ క్లబ్లు ఏర్పాటు చేయాలని విద్యార్థులకు సూచించారు. వైద్య విద్యార్థులకు ఫోటో గ్రఫీ, వీడియో గ్రఫీలో ఆశక్తి ఉంటే ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేద్దామన్నారు. క్లబ్బులు, సామాజిక సేవా కార్యాక్రమాలు నిర్వహణకు నిధులు మంజూరు చేస్తామని చెప్పారు.

### భవన నిర్మాణాలు వేగంగా పూర్తి చేయండి

అనంతరం మెడికల్ కళాశాల నిర్మాణ సంస్థ ప్రతినిధులు, ఇంజనీరింగ్ అధికారులతో భవన నిర్మాణాల పురోగతిపై సమీక్షించారు. అదనపు వర్కర్ల ను నియమించి నిర్మాణాలను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. పంచాయతీ అధికారులు, గ్రామీణ నీటి సరఫరా విభాగం, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా సందర్శించి మురుగు కాలువల చర్యలు చేపట్టాలన్నారు. సోలార్ ప్యానెల్స్ ఏర్పాటుపై ఆరా తీసారు. బ్లాక్1 ఏప్రిల్ లోను, బ్లాక్ 2 ఆగస్టు, బ్లాక్ 3 జూన్ నెలలో పూర్తి చేస్తామని ఇంజనీరింగ్ అధికారులు వివరించారు. వసతి గృహాలను ఏప్రిల్ నెల నాటికి పూర్తి చేస్తామని పేర్కొన్నారు. వైద్య విద్యార్థినీ, విద్యార్థుల వసతి గృహాలను సిబ్బంది నివాస గృహాలను మే నెలలో పూర్తి చేయడం జరుగుతుందన్నారు. నెట్ వర్కు కవరేజి, కాలేజీ బస్సులు ఆడిటోరియం, ఆట స్థలం ఏర్పాటు చేయాలని వైద్య విద్యార్థులు కలెక్టర్ దృష్టికి తీసుకుని వచ్చారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డి. హేమలతా దేవి, వైస్ ప్రిన్సిపాల్ కె. లక్ష్మి కుమారి, ప్రొఫెసర్ డా. శిరీషా, ఈ ఈ అచ్చంనాయుడు, డి. ఇ.లు. జి.ఎస్. ఎన్. వర్మ, ఎ. ఫణికుమార్, జె. ఇ. సురేష్, డిజి ఎం, మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

# స్టేషన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి



(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వ సూచనల మేరకు ఈరోజు పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి. మాధవరెడ్డి, ఐపీఎస్ జిల్లా పోలీస్ కార్యాలయం ప్రాంగణం చుట్టుపక్కల ఉన్న పరిసరాలను స్వచ్ఛంద కార్యక్రమంలో భాగంగా పరిశుభ్రం చేశారు. అదేవిధంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఉన్న డిసిఆర్బి, ఎస్బి, కమ్యూనికేషన్, మహిళా సెల్,డిపిఓ,ఆర్మ్ రిజర్వు ఆఫీసులను ఎస్పీ సూచనల మేరకు ఆఫీసు అధికారులు సిబ్బంది తమ కార్యాలయాలని శుభ్రం చేయడంతో పాటుగా చుట్టుపక్కల పరిసరాలలో వుండే చెత్తా చెదారం, పిచ్చిమొక్కలను,పచ్చికను తొలగించి పరిశుభ్రం చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మన చుట్టుపక్కల పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ఆహ్లాదకరమైన, ప్రశాంతమైన వాతావరణం నెలకొంటుందని అందువలన మనసు ప్రశాంతతతో కూడి ఆరోగ్యకర వాతావరణంలో,క్రమశిక్షణగా విధులు నిర్వర్తించొచ్చు అన్నారు.ఎస్పీ పిలుపు మేరకు ఈ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో జిల్లాలో ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ల, ఎస్డిపిఓ, సర్కిల్ కార్యాలయాల అధికారులు, సిబ్బంది పాల్గొని వారి స్టేషన్లు/కార్యాలయాలు శుభ్రం చేయడంతో పాటుగా చుట్టుపక్కల పరిసరాలలో వుండే చెత్తా చెదారం, పిచ్చిమొక్కలను,పచ్చికను తొలగించి పరిశుభ్రం చేశారు.ఈ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఎస్పీ గారితో పాటుగా డిసిఆర్బి సిఐ సుధాకర్, ఎస్బీ ఎక్స్ సిఐ రమేష్, ఏఆర్ ఆర్ ఐ రాంబాబు, కార్యాలయంలో పనిచేసే ఎస్సైలు ఆర్ఎస్ఐలు మరియు ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# పదవ తరగతిలో శత శాతం ఉత్తీర్ణతే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నత పాఠశాలలో శనివారం కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ నెల వరకు సిలబస్‌ను పూర్తి చేయడంపై క్లస్టర్ ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థి విద్యా తీరు విశ్లేషణ ఆధారంగా వారికి తగిన బోధన చేయాలని తెలిపారు. సీ,డీ గ్రేడ్ విద్యార్థులను దత్తత తీసుకొని ప్రత్యేకంగా బోధించాలన్నారు.పరీక్షలకు కొద్ది సమయం ఉన్నందున అందుకు తగిన ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని సూచించారు. క్లస్టర్ రిసోర్స్ పర్సన్లతో మార్గ దర్శకత్వంలో మోడల్ పాఠాలను తయారీ చేసి, ఉత్తమ బోధన చేయాలని కలెక్టర్ హితవు పలికారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి డా. ఎన్.తిరుపతినాయుడు, ఉప విద్యాశాఖాధికారులు, మండల విద్యాశాఖాధికారులు, క్లస్టర్ ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వ్యర్థ రహిత నగరంగా విశాఖను తీర్చిదిద్దుదాం..

## విశాఖ జిల్లా కలెక్టర్, జీవీఎంసీ ఇన్‌చార్జ్ కమిషనర్ ఎమ్.ఎన్.హరేంధిర ప్రసాద్



విశాఖపట్నం, ఫిబ్రవరి 15, మేజర్‌న్యూస్

వ్యర్థ రహిత నగరంగా విశాఖను తీర్చిదిద్దుదామని విశాఖ జిల్లా కలెక్టర్ మరియు జీవీఎంసీ ఇన్ చార్జ్ కమిషనర్ ఎమ్.ఎన్.హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు . శనివారం ఆయన రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు 2025 జనవరి నుండి డిసెంబర్ వరకు ప్రతినెల 3వ శనివారం స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలలో భాగంగా 2వ జోన్ ఎండాడ ప్రాంతంలో ఆర్.ఆర్.ఆర్ సెంటర్ ప్రాంగణంలో ఫిబ్రవరి 15 శనివారం వ్యర్థాల విభజన, సేంద్రీయ ఎరువు తయారీ వాటి వినియోగముపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఇంటిలోని నిత్యం ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను కాలువలలో, బహిరంగ ప్రదేశాలలో పడవేయకుండా వాటిని తడి ,పొడి ,ప్రమాదకరమైన వ్యర్థాలుగా విభజించి పారిశుద్ధ్య సిబ్బందికి అందించాలన్నారు.అలాగే తడి వ్యర్థాలనుండి ఇంటి వద్దే సేంద్రియ ఎరువును తయారు చేసుకుని మిద్దె తోటలపై, కమ్యూనిటీ గార్డెన్లలో కూరగాయలు, పండ్లు, పూల మొక్కలకు వినియోగించుకోవాలని తద్వారా ఆర్థిక లాభం చేకూర్చుకోవడమే కాకుండా , ఆహ్లాదకరమైన పర్యావరణం చేకూరి ఆరోగ్య జీవనానికి దోహదపడుతుందని తెలిపారు. అలాగే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులకు స్వస్తి పలికి ప్రత్యామ్నాయ వస్తువులను వినియోగించాలన్నారు.ప్లాస్టిక్ వ్యర్థాలు, బహిరంగ ప్రదేశాల్లో,కాలువలలో పడవేయడం వలన కాలువలలో అడ్డంకులు ఏర్పడి పొంగిపొర్లుతున్నాయన్నారు. తద్వారా జీవీఎంసీ కి ఎంతో ఆర్థిక నష్టం కలుగుతోందని, దోమలు వృద్ధి చెంది సీజనల్ వ్యాధులు ప్రబలి ప్రజలు అనారోగ్యానికి గురవుతారన్నారు.వ్యర్థాల పునర్వినియోగ ప్రక్రియకు నివాసిత సంక్షేమ సంఘాలు , ఎస్ హెచ్ జి మహిళా సభ్యులు , ఆర్పీలు సహకరించినట్లయితే వ్యర్థ రహిత నగరంగా విశాఖను ప్రజల సహకారంతో తీర్చిదిద్దవచ్చునన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సూచించిన స్వర్ణ ఆంధ్ర ,స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను నెలరోజుల పాటు ప్రజలందరూ పాటించి అవగాహన కలిగి ఉండాలని తద్వారా స్వచ్ఛ విశాఖను మనం అభివృద్ధి చేసుకోవచ్చని కలెక్టర్ సూచించారు. స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలు రాష్ట్రమంతటా , స్వచ్ఛ విశాఖ లక్ష్యంగా నగరంలో గల అన్ని వార్డులలో అన్ని ప్రాంతాలలో ప్రజల సహకారంతో జరుగుతున్నాయన్నారు. అనంతరం తడి, పొడి మరియు ప్రమాదకరమైన వ్యర్థాల విభజన, సేంద్రీయ ఎరువు తయారు చేసే ప్రక్రియ ప్రదర్శనను పరిశీలించిన అనంతరం స్వర్ణ ఆంధ్ర– స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేసిన తదుపరి ప్లకార్డులతో నిర్వహించిన ర్యాలీలో కలెక్టర్ పాల్గొన్నారు. అనంతరం జీవీఎంసీ అదనపు కమిషనర్ ఆర్.సోమన్నారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వర్ణ ఆంధ్ర –స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా 3వ శనివారం సేంద్రియ ఎరువు తయారీ దాని వినియోగం పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నగరంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. సేంద్రియ ఎరువు తయారుచేసి మిద్దె తోట్లకు ఉపయోగించచదం ద్వారా ఆర్థిక లాభం, ఆరోగ్యము, పర్యావరణ పరిరక్షణ , నగర పచ్చదనం మొదలైనవి చేకూరుతాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో అదనపు కమీషనర్లు డి.వి.రమణమూర్తి, ఎస్.ఎస్.వర్మ, ప్రధానవైద్యాధికారి డాక్టర్ .ఇ.ఎన్.వి.నరేష కుమార్, కార్యనిర్వాహక ఇంజినీరు శాంతిరాజ్, ఎ.ఎం.ఒ.హెచ్. డాక్టర్ ఎన్.కిషోర్, ఉద్యానవనం అధికారులు, శానిటరీ సూపర్ వైజర్లు, శానిటరీ ఇన్ స్పెక్టర్లు, ఎపిడిలు, నివాస సంక్షేమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# వాస్తవాల్ని వెలుగులోకి తెచ్చే..మీడియాను బెదిరిస్తారా?

## నోటీసులు వెనక్కు తీసుకోకపోతే ఉద్యమం చేపడతాం

## –ఆర్డీవో శ్రీలేఖ నిరంకుశత్వంపై గళమెత్తిన దళిత, మహిళ ప్రజా సంఘాలు, జర్నలిస్టు యూనియన్ల హెచ్చరిక



విశాఖపట్నం, ఫిబ్రవరి 15, మేజర్‌న్యూస్

విశాఖ ఆర్డీవో శ్రీలేఖ వ్యవహారంపై దళిత, మహిళా ప్రజా సంఘాలు, జర్నలిస్టు సంఘాల నేతలు మండిపడ్డారు. ఉత్తరాంధ్ర ప్రజా సంస్థ కన్వీనర్, 'లీడర్' సంపాదకులు వీవీ రమణ మూర్తికి విశాఖ ఆర్డీవో శ్రీలేఖ తనకు లేని అధికారాల్ని కట్టబెట్టుకుని చట్ట విరుద్ధంగా నోటీసిచ్చిన విషయం తెలిసిందే. ఆర్డీవో శ్రీలేఖ పంపిన నోటీసులు ప్రజాస్వామ్యాన్ని అవహేళన చేస్తూ, చట్ట విరుద్ధంగా ఉన్నాయని, దానిని వ్యతిరేకిస్తూ శనివారం నగరంలోని పౌర గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రజాస్వామ్య వాదులంతా భగ్గుమన్నారు. భావ ప్రకటన స్వేచ్ఛను, వాక్ స్వాతంత్రాన్ని, పత్రికా స్వేచ్ఛను హరించే విధంగా శ్రీలేఖ నోటీసులు పంపించి బెదిరింపులకు పాల్పడేలా అందులో సారాంశం ఉందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. మీడియా ప్రతినిధులు ప్రజలకు వాస్తవాలు వెల్లడి చేసే హక్కు ఉందని, ఆమె పంపిన చట్ట విరుద్ధమైన ఈ నోటీసు మాత్రం దానిని నిరాకరిస్తోందన్నారు. విశాఖలో అనేక భూముల్లో కుంభకోణాలు జరుగుతున్నాయని, నిత్యం పత్రికలు, చానెళ్లు వాటిని వెలుగులోకి తెస్తున్నాయని గుర్తు చేశారు. ఆర్డీవో శ్రీలేఖ పంపిన నోటీసు ప్రకారమైతే వాటిని వెలుగులోకి తీసుకువచ్చి ప్రభుత్వం దృష్టికి, ప్రజలకు తెలియజేయకూడదా అంటూ వారంతా ఎద్దేవా చేశారు. వాస్తవాల్ని వెలుగులోకి తీసుకువచ్చే మీడియాను బెదిరిస్తారా అని వారంతా ప్రశ్నించారు. నోటీసుల్ని వెనక్కి తీసుకోకపోతే అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, జర్నలిస్ట్ యూనియన్లతో& కలిసి ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఆర్డీవో శ్రీలేఖను సస్పెండ్ చేసి రాజ్యాంగానికి విరుద్ధంగా నోటీసులు పంపిన ఆమెపై చర్యలు తీసుకునేలా భవిష్యత్తు కార్యచరణ రూపొందిస్తున్నట్టు వెల్లడిరచారు. సమావేశంలో ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం లక్ష్మి, రాజకీయ ఖైదీల విడుదల కమిటి కన్వీనర్ న్యాయవాది కె.పద్మ, కుల నిర్మూలన పోరాట సమితి నాయకులు డెంకాడ ఆనంద్, ఏపీడబ్ల్యూజే నాయకులు, సీనియర్ జర్నలిస్టు డాక్టర్ ఎంఆర్ఎన్ వర్మ, ఏపీ జర్నలిస్ట్ సంఘం నాయకులు ఈఎన్ఎస్ బాలు, భీమ్సేన్ వార్ నాయకులు డాక్టర్ వసంత రాజేంద్రప్రసాద్, టీడీపీ లీగల్ సెల్ జనరల్ సెక్రెటరీ వీవీ గిరి, ఏపీ విద్యా పరిరక్షణ కమిటీ ప్రతినిధి మాస్టర్ కిషోర్, కాంగ్రెస్ నాయకులు సోడదాసి సుధాకర్, చైతన్య మహిళా సమైక్య నాయకులు లలిత, భారత నాస్తిక సమాజం ప్రతినిధులు జె.శ్యామల విజ్ఞానంద్, పీవోడబ్ల్యూ జిల్లా ప్రెసిడెంట్ వెంకటలక్ష్మి, అరుణోదయ ప్రతినిధి బాలనాగమ్మ, ఏపీ మీడియా ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వాల్మీకీ నాగరాజు, 'విదసం' బూసి వెంకటరావు, ముదపాక భూ బాధితుల సంఘం ప్రతినిధి నీలాపు రమణ, ఇతర నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# దేశ ఆర్థిక వ్యవస్థ బలవృద్ధంలో చార్టెడ్ అకౌంటెంట్స్ పాత్ర కీలకం

## చార్టర్డ్స్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షుడు ప్రసన్న కుమార్



విశాఖపట్నం, ఫిబ్రవరి 15, మేజర్‌న్యూస్

భారతదేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతంలో చార్టెడ్ అకౌంటెంట్స్ పాత్ర కీలకంగా ఉందని చార్టెడ్ అకౌంట్స్ ఆఫ్ ఇండియా కౌన్సిల్ ఉపాధ్యక్షుడు ప్రసన్నకుమార్ చెప్పారు. చార్టర్డ్స్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత తొలిసారిగా వచ్చిన ఆయనకు చార్టెడ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా విశాఖపట్నం, కార్యవర్గం ఆయనను ఘనంగా సత్కరించింది. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 4 లక్షల 30 వేల మంది చార్టెడ్ అకౌంటెంట్స్ ఉన్నారని, ఎనిమిది లక్షల మంది స్టూడెంట్స్ ఉన్నారని తెలిపారు. చార్టెడ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా కార్యవర్గంలో 40 మంది ఎన్నికవ్వగా, అందులో ఎనిమిది మంది కేంద్ర ప్రభుత్వం నియమించబడిన కౌన్సిల్ సభ్యులుగా ఉన్నారని తెలిపారు. ఈ కౌన్సిల్ సంబంధించి జరిగే ఎన్నికల్లో తనను ఉపాధ్యక్షుడిగా ఎన్నుకున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు. 2017లో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జిఎస్టి పై చాలామందికి అపోహలు ఉండగా, వాటన్నింటిని చార్టెడ్ అకౌంటెంట్స్ నివృత్తి చేశారని, ఇవాళ భారతదేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి ఎంతో దోహద పడిందని తెలియజేసారు. వికసిత్ భారత్ 2047 బృహత్తర కార్యక్రమానికి చార్టెడ్ అకౌంటెంట్స్ పాత్ర కీలక భూమిక పోషిస్తుందని వివరించారు. చార్టెడ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా 1949లో ఏర్పాటు కాగా దేశవ్యాప్తంగా 170 పైచిలుకు బ్రాంచ్ లు ఉన్నట్లు తెలిపారు. అలాగే ఎనిమిది రీజనల్ కార్యాలయాలు ఉన్నట్లు వివరించారు. విశాఖపట్నంలో 1977 లో బ్రాంచ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన ఇన్కమ్ టాక్స్ బిల్లుకు సంబంధించి సలహాలు సూచనలు ఇవ్వడానికి చార్టెడ్ అకౌంటెంట్స్ సిద్ధంగా ఉన్నారని వివరించారు. ఈ బిల్లు దేశ ఆర్థిక వ్యవస్థకు ఎంతో ఉపయోగపడనందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సమావేశంలో చార్టెడ్ అకౌంటంట్స్ ఆఫ్ ఇండియా సభ్యులు పాల్గొన్నారు.

# ఎన్నికల హామీలు అమలుపరచడంలో ప్రభుత్వం విఫలం

## - వైకాపా జిల్లా ఉపాధ్యాక్షుడు అన్నెపు

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 15, మేజర్‌న్యూస్



కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో హామీలు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను అమలు పరచడంలో కూటమి ప్రభుత్వం విఫల మైందని వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యాక్షుడు అన్నెపు రామారావు అన్నారు. ఆయన శనివారం స్థానిక విలేకర్లుతో మాట్లాడుతూ తల్లికి వందనం పేరుతో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి రూ.15వేలు, రైతు భరోసా పేరుతో రైతుకు రూ.20వేలు అందజేస్తామన్నారని ఇప్పటి వరకు అమలు చేయలేదు కదా ఆఖరికి ధాన్యం పొలాల్లో ఉండిపోవడంతో కొనే నాథుడు లేక రైతన్నల గోష పెడుతున్నారని, ఈ విషయం ఎవరికి చెప్పుకోవాలి ఇదేనా మీ రైతు ప్రభుత్వం మని దీనిపై మంత్రి అచ్చెన్నాయుడు నాయుడు సమాధానం చెప్పాన్నారు. ఊరూరా బెల్ట్ షాపులు పెట్టి మద్యం ఏరుల్కె పారిస్తున్నారు తప్ప ప్రజలకు చేసింది శూన్యమన్నారు. వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, నాయకులకు రెడ్‌బుక్ పేరుతో వేధించడం తప్ప చేసింది ఏమీ లేదని, కూటమి ప్రభుత్వం పై ప్రజలు విసుగుపోయారని మళ్లీ జగనన్న ప్రభుత్వం వస్తుందని, రామరాజ్యాం కోసం ప్రజలు కోరుకుంటున్నారు. సూపర్ సిక్స్ పథకాల అమలు పరచలేక ప్రభుత్వం చేతులెత్తేసిందని, ఉచిత బస్సు పథకం, ఫీజు రీయింబర్స్మెంట్, ఆరోగ్యశ్రీ పథకాల జాడలేదని ఈ పథకాలు భూతద్దంలో పెట్టి చూసిన కనిపించట్లేదన్నారు. చంద్రబాబు నాయుడు ఎప్పుడు నిజం చెప్పడని అబద్దాలతో ప్రజలను మోసగించటం తప్పు అని ఆయన విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఈ ఎనిమిది నెలల్లో 1,30,000 కోట్లు రూపాయలు అప్పులు చేయటం తప్ప చేసిన అభివృద్ధి ఏమిటని, ఆ డబ్బులు ఎవరి జోబులోకి వెళ్ళాయో ప్రజలుకు సమాధానం చెప్పాలన్నారు. ఈ ప్రభుత్వం వచ్చాక పంచాయతీ వ్యవస్థలన్ని సర్వనాశనం చేశారని, స్థానిక ప్రజాప్రతినిధుల్ని పక్కనపెట్టి వాళ్ల కార్యకర్తలతో పంచాయితీలను నడిపిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు, జడ్పీటీసీ దుబ్బ వెంకటరావు, వైకాపా నాయకులు పేడాడ వెంకటరావు, నూక సత్యరాజు, బొడ్డు అప్పన్న తదితరులు పాల్గొన్నారు.






ఉత్తరాంధ్ర వాసుల చిరకాల వాంఛ వాల్తేరు డివిజన్ ను నూతన సౌత్ కోస్ట్ రైల్వే జోన్ లోనే ఉంచేందుకు కృషి చేసిన ఎంపీ శ్రీభరత్ గారికి విశాఖ ఎయిర్పోర్ట్ వద్ద ఘన స్వాగతం పలికిన రైల్వే ఉద్యోగులు, నాయకులు.. ఈ కార్యక్రమంలో రైల్వే యూనియన్ సీనియర్ విశ్రాంత నాయకులు చలసాని గాంధీ, రైల్వే నాయకులు %=ఊూ% రావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు..

## పుట్టిన ఊరుని ప్రపంచానికి

# పరిచయం చేస్తా

### కదలిరండి అని యువతకు పిలుపు : ఎమ్మెల్యే



**పార్వతిపురం ద్వారా ఫిబ్రవరి 15 ( మేజర్ న్యూస్):**



తాను పుట్టిన ఊరు రుణం తీర్చుకుంటానని ప్రపంచంలోనే నర్సిపురం గ్రామం అంటే గుర్తుండిపోయేటట్లు అభివృద్ధి చేసి చూపిస్తానని ఎమ్మెల్యే బోనల విజయ్ చంద్ర అన్నారు. యువత తలుచుకుంటే ఏదైనా సాధించగలదని కేవలం శ్రమతో కూడికున్న సంకల్ప బలం ఒక్కటే దానికి పెట్టుబడిని తెలిపారు. జీవితాన్ని చదవండి మీలో మీరు మార్పు చెందండి అప్పుడే ఉన్నత శిఖరాలకు చేరుకునే అవకాశం ఉంటుందిని యువకులను ఉద్దేశించిఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. మన ఊరు నర్సిపురమే ప్రపంచం కాదు ...ఈ ఊరిని ప్రపంచానికి పరిచయం చేయాలంటే మనల్ని మనం మార్పు చేసుకుంటూ పరిస్థితులను ఆకలింపు చేసుకుంటూ సాంకేతికతను సద్వినియోగం చేసుకుంటూ ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. నియోజకవర్గంలోని నర్సిపురంలో యువతతో ఆయన శనివారం సమావేశం అయ్యారు .వాలీబాల్ ఆటలు యువకులతో కలిసి ఆడి, వారిలో ఉత్సాహం నింపారు. పుస్తకాలు అలవాటు చేసుకుంటే అనేక అంశాలు తెలుసుకొని అవకాశం ఉంటుందిన్నారు .చిన్న చిన్న ఉద్యోగాలతో సొంత ఊర్లో ఉండిపోవాలని ఆలోచన యువత ఎదుగుదలకు అడ్డుకట్టు వేస్తుందిన్నారు. తను సామాన్య కండక్టర్ కొడుకునని, ప్రభుత్వ వసతి గృహాల్లో చదువుకొని ఇంజనీరింగ్ పూర్తి చేశానని గత జ్ఞాపకాలను ఎమ్మెల్యే గుర్తుచేసుకొని భావోద్వేగానికి లోనయ్యారు. ప్రభుత్వ ఉద్యోగం వచ్చిన కాదునుకొని సాఫ్ట్వేర్ రంగవైపు వెళ్ళానని తర్వాత ఎన్జీవోస్ లో పనిచేసే అనేక దేశాల్లో పర్యటించానని యువతులకు అన్నారు. బయట ప్రపంచాన్ని కళ్ళతో చూడడం మూలంగానే అనేక అంశాలు నేర్చుకునే అవకాశం కలిగిందిని తర్వాత రాజకీయంలోకి రావడం జరిగిందన్నారు. యువతను ప్రపంచానికి పరిచయం చేయడం తద్వారా తమ ప్రాంతం ప్రపంచానికి పరిచయం అయ్యేలా చేయాలన్న సంకల్పంతో యువతతో సమావేశం నిర్వహించడం జరిగిందిన్నారు. ఈ ప్రాంతానికి కొంతమంది నిపుణులు మేధావులను తీసుకువచ్చి యువతతో సమావేశం అయ్యేలా ఆలోచన చేస్తున్నామని త్వరలో అది కార్యరూపం దాల్చేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నాయకులు, యువత పాల్గొన్నారు

## గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవాలి

### సిడిపిఓ శ్రీనివాసరావు



**పార్వతిపురం రూరల్ ఫిబ్రవరి 15 (మేజర్ న్యూస్):**

గర్భిణీలు బాలింతలు క్రమం తప్పకుండా పూర్తిస్థాయిలో పౌష్టికాహారం తీసుకున్నప్పుడే వారిలో రక్తహీనత తగ్గుతుందని అలాగే ప్రసవ సమయంలో ఇబ్బందులు కలగవని సిడిపిఓ శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని పెద్ద బండపల్లి ప్రాజెక్టు పరిధిలో పుట్టూరు అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలు బాలింతలకు పౌష్టికాహారం యొక్క ఆవశ్యకతను వివరించారు శనివారం జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సిడిపిఓ పాల్గొని గర్భిణీల్లో అవగాహన కల్పించారు ప్రతి ఒక్కరూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా పంపిణీ అవుతున్న ప్రతి పదార్థాన్ని సద్వినియోగం చేసుకోవాలని క్రమం తప్పకుండా బెల్లంతో తయారు చేసిన వస్తువులను ఉపయోగించాలని సూచించారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ బంగారం తో పాటు అంగన్వాడి కార్యకర్తలు గర్భిణీలు ఉన్నారు.



## స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్రా సాధిద్దాం

**మన పరిసరాలను మనమే పరిశుభ్రంగా ఉంచుదాం**

**మన ఇంటి చెత్తను మనమే ఆదాయవంతంగా నిర్మూలించుదాం.**



**ఎ పార్థసారథి, పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్.**

స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్రా సాధిద్దామని గాజువాక పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎ పార్థసారథి పిలుపునిచ్చారు. శనివారం ఉదయం మురళీ నగర్ లోని వైశాఖి స్పోర్ట్స్ క్లబ్ పార్క్ లో ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఆర్ ఇది ముకుంద ఆదేశానుసారం వనమాలి, సిటిజి, వాకర్స్ క్లబ్, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒల సారథ్యంలో స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్రా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్థసారథి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రతి రోజూ తమ ఇంటిని, తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని కోరారు. ప్రతి ఒక్కరూ తమ వీధులు చెత్త, చెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా అవగాహన కల్పించేందుకు కృషి చెయ్యాలి అని వివరించారు. ఈ కార్యక్రమంలో వనమాలి, సిటిజి ప్రతినిధి మళ్ళ సరిత మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇంటి వద్ద నుంచి వచ్చే వ్యర్థాలు ఆదాయవంతంగా నిర్మూలించాలని కోరారు. తమ సభ్యులు అందరూ కూరగాయల వ్యర్థాలు ఎరువుగా తయారు చేసుకుంటామన్నారు. మార్కెట్ కి వెళ్ళే సమయంలో గుడ్డ సంచులు తీసుకుని వెళ్తారని అన్నారు. వాడి వదిలేసే ప్లాస్టిక్ వినియోగించరాదన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిపిసిబి ప్రతినిధులు చంద్రశేఖర్, శ్యాం, వాకర్స్ క్లబ్ ప్రతినిధులు, వైశాఖి స్పోర్ట్స్ క్లబ్ ప్రతినిధులు, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం, గ్రీన్ వాలంటీర్లు జె రాజేశ్వరి, ఐ కృష్ణ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ నిర్వహిస్తూ... ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

### నియోజకవర్గం ఎమ్మెల్యే విజయ్ చంద్ర



**పార్వతీపురం, ఫిబ్రవరి 15, మేజర్ న్యూస్ :**

ప్రజల సమస్యలను పరిష్కరించే వేదికగా టిడిపి కార్యాలయం ప్రజా వేదిక నిలుస్తుంది. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా, పార్వతీపురం అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నానని ఎమ్మెల్యే విజయ్ చంద్ర పేర్కొన్నారు. శనివారం టిడిపి కార్యాలయం ప్రజా వేదికలో ఉదయం నండి రాత్రి వరకు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో పట్టణం నుంచి ప్రజానికం, మరియు పలు ప్రాంతాలకు చెందిన ప్రజలు తమ సమస్యల అర్జీలను ఎమ్మెల్యే విజయ్ చంద్ర దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల సమస్యలను విన్న ఎమ్మెల్యే సంబంధిత శాఖల అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకున్నారు.

## కలెక్టరేట్లో "స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్"

**కలెక్టరేట్ ను పరిశుభ్రంగా తీర్చిదిద్దాలి - ఉద్యోగులందరూ భాగస్వాములు కావాలని పిలుపు**

**పారిశుధ్య కార్మికునికి దుస్సాలువతో సత్కారం - జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్**

**పార్వతీపురం, ఫిబ్రవరి 15, మేజర్ న్యూస్ :**



పార్వతీపురం కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివాస్ కార్యక్రమం జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ అధ్యక్షతన శనివారం జరిగింది. ప్రతి రోజూ వివిధ పనుల కొరకు అధిక సంఖ్యలో ప్రజలు కలెక్టరేట్ కు వస్తుంటారని, అటువంటి వారికి ఆహ్లాదకర వాతావరణం కనిపించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రాంగణంలో గల పిచ్చి మొక్కలను శుభ్రం చేసి, అందంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ సూచించారు. ప్రతి నెలా మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించాలని రాష్ట్రప్రభుత్వం పిలుపునిచ్చిన సంగతి విదితమే. అందులో భాగంగా స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని కలెక్టరేట్లో నిర్వహించారు. కలెక్టర్ కార్యాలయ సూపరింటెండెంట్లు, అధికారులు, ఉద్యోగులు, పారిశుధ్య సిబ్బంది తదితరులు భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. మన ఇంటి పరిసరాలను ఎంత పరిశుభ్రంగా ఉంచుతామో అంతే పరిశుభ్రతతో కార్యాలయ పరిసరాలను ఉంచాలని, కలెక్టరేట్ ప్రాంగణమే కాకుండా, ప్రతి కార్యాలయ పరిసరాలను పరిశుభ్రతగా ఉంచాలని కలెక్టర్ ఆకాంక్షించారు. పారిశుధ్య విధుల్లో విశేష సేవలు కనబరచిన పారిశుధ్య కార్మికుడు జలగొడుగుల చిరంజీవికి కలెక్టర్ ఈ సందర్భంగా దుస్సాలువతో ఘనంగా సత్కరించారు. పరిసరాల పరిశుభ్రత తోనే ఆరోగ్యం పదిలంగా ఉంటుందని, ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ కోరారు. అనంతరం పారిశుధ్య కార్యక్రమంపై జేసీకి కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్.శోబిక, జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, కెఆర్ ఆర్సీ ప్రత్యేక ఉప కలెక్టర్ పి.ధర్మచంద్రా రెడ్డి,మునిసిపల్ కమిషనర్ సిహెచ్. వెంకటేశ్వర్లు,కలెక్టర్ కార్యాలయంలోని వివిధ విభాగాల సూపరింటెండెంట్లు, అధికారులు, ఉద్యోగులు, పారిశుధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎం ఎల్ సి సి ద్వారా సమస్యలు పరిష్కారం



**మునగపాక ఫిబ్రవరి 15 మేజర్ న్యూస్**

మండల కేంద్రమైన మునగపాక తహసిల్దార్ కార్యాలయంలో శనివారం ఎం ఎల్ సి సి సమావేశంలో దీర్ఘకాలికంగా ఉన్న 5 కంప్లైంట్లను పరిష్కరించారు, ఈ సమావేశంలో ప్రత్యేక అధికారి ప్రభాకర్ రావు, తహసిల్దార్ ఎస్ ఆదిమహేశ్వరరావు, ఎంపీడీవో ఎం ఉషారాణి, ఎస్సై, పి. ప్రసాద్ రావు లు ఇరు వర్గాలతో ప్రత్యేకంగా మాట్లాడి, కౌన్సిలింగ్ ఇచ్చి, ఐదు కేసులను రాజీ అయ్యేవిధంగా చేసామన్నారు, ఈ కార్యక్రమంలో డిటి శేషుబాబు, రీసర్వ్ డిటి పడాల్, సీనియర్ అసిస్టెంట్ నాగేశ్వరరావు, వీఆర్వో నాగేంద్ర, ఇరుపక్షాల కక్షీదారులు పాల్గొన్నారు

## కలెక్టరేట్ లో సచ్చాంధ్ర క్యాక్రమాలు



**విజయనగరం బ్యూరో, ఫిబ్రవరి 15, మేజర్ న్యూస్ :**

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు కలెక్టరేట్ లో 3వ శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలను నిర్వహించారు. కల్లెక్టరేట్ లో నున్న అన్ని శాఖల అధికారులు, సిబ్బంది వారి కార్యాలయాల పరిసరాలలో నున్న చెత్తను, ప్లాస్టిక్ ను ఏరివేసి పోగులుగా వేయగా మున్సిపల్ వాహనం లో వాటిని తొలగించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్ కలెక్టరేట్ ఆవరణలో అధికారులు సిబ్బందితో స్వచ్ఛంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కలెక్టరేట్ లోపల పర్యటించి అన్ని శాఖల పరిసరాలను తనిఖీ చేసారు. బయట లోపల ఉన్న చెత్తలను పరిశుభ్రం చేసి ప్లాస్టిక్ , వ్యర్థాలను తొలగించాలని అధికారులకు ఆదేశించారు. సాయంత్రం లోపల కలెక్టరేట్ మొత్తం పరిశుభ్రం చేయాలనీ ఆదేశాలు జారీ చేసారు. ప్రతి కార్యాలయం లో మూడు రంగుల బిన్లను ఏర్పాటు చేయాలనీ జే సి సూచించారు. ఈ వారం చెత్తను మూడు డస్ట్ బిన్ల లో వేయాలనే ఉద్దేశ్యంగా నిర్ణయించగా ఆకు పచ్చ బిన్ ను తడి చెత్త కోసం, నీలం రంగు బిన్ పొడి చెత్త ను, ఎరుపు రంగు బిన్ లో రసాయనిక వ్యర్థాలను వేయాలని అవగాహన కలిగించారు. ఈ చెత్తను రోజు పారిశుధ్య వాహనాలకు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో డి.ఆర్.ఓ శ్రీనివాస మూర్తి, సి.పి.ఓ బాలాజీ, కలెక్టరేట్ ఏ.ఓ దేవ్ ప్రసాద్, దివ్యాంగుల శాఖ, కలెక్టరేట్ లో నున్న అన్ని శాఖల నుండి అన్ని సెక్షన్ల నుండి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మునగపాకలో స్వచ్ఛహి - సేవ




**మునగపాక ఫిబ్రవరి 15, మేజర్ న్యూస్ :**

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మునగపాక, నాగులపల్లి లో 3వ శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలను నిర్వహించారు. మునగపాక లో నున్న అన్ని శాఖల అధికారులు, సిబ్బంది వారి కార్యాలయాల పరిసరాలలో నున్న చెత్తను, ప్లాస్టిక్ ను ఏరివేసి పోగులుగా వేయగా పంచాయితీ వాహనం లో వాటిని తొలగించారు. ఈ సందర్భంగా మండల కార్యాలయం ఆవరణలో అధికారులు సిబ్బందితో స్వచ్ఛంధ్ర ప్రతిజ్ఞ చేయించారు, ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ ఎస్ ఆదిమహేశ్వరరావు, ఎంపీడీవో ఎం ఉషారాణి, డీటీ శేషుబాబు, ఈ ఓ ఆర్ డి ఎం సోమరాజు, పంచాయతీ కార్యదర్శులు ఎన్ రమేష్, నాగేశ్వరరావు, శివరాం, వినయ్, ఆళ్ల వీరు నాయుడు, వీఆర్ఏలు సన్యాసిరావు, శాంతి, చిన్న, శ్రీను, రాజు, తదితరులు పాల్గొన్నారు

## స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ పై అవగాహన

### ఎంపీడీఒ జి. భాస్కరరావు.!

**మెరకముడిదాం ఫిబ్రవరి 15 మేజర్ న్యూస్.**



ప్రతీ ఒక్కరూ స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ దిశగా అడుగులు వేయాలని మెరకముడిదాం మండల పరిషత్ అభివృద్ధి అధికారి గొర్లె. భాస్కరరావు ప్రజలును కోరారు. స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ స్వచ్ఛ దివస్ కార్యక్రమమును పురస్కరించుకొని ఉదయం 10 గంటలకు మండలంలో అన్ని పంచాయతీలలోనూ తడి చెత్త, పొడి చెత్తను వేరు చేయడంపై ఇంటింటా అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఎంపీడీఒ భాస్కరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎంపీడీఒ మండల హెడ్ క్వార్టర్ మెరకముడిదాం లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణ కాలుష్యమును నివారించుటకు గ్రామాలలోని ప్రతి ఒక్కరూ వ్యర్థ పదార్థాల నిర్వహణలో భాగస్వామ్యం కావాలని కోరారు. చెత్తను రోడ్లపైన, వీది కాలువలపై వేయడం చటరీత్యా నేరమన్నారు. ప్రతి ఇల్లు తడి చెత్తను, పొడి చెత్తను వేరు చేసి పంచాయతీలో గ్రీన్ అంబాసిడర్లకు అందించాలని కోరారు. తడి చెత్తను పొడి చెత్తను విభజించేటప్పుడు కుళ్లిపోయే స్వభావం కలవాటిని తడి చెత్తగాను, కుల్లని స్వభావం కల పదార్థములను పొడి చెత్త గాను వేరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఒ తో పాటు మండల పంచాయతీ విస్తరణ అధికారి, ఆర్ డబ్ల్యు ఎస్ ఏ.ఈ శివకుమార్, కోఆర్డినేటర్ చుక్క శివ తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్ర- స్వచ్ఛదివాస్ లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**గరుగుబిల్లి సర్పంచ్ కలిశెట్టి ఇందుమతి వెల్లడి**

**పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ఎటువంటి వ్యాధులు ప్రభలవు**

**కార్యక్రమం యొక్క ఆవశ్యకత తెలియజేసేందుకు మానవహారం కార్యక్రమ%శీ**

**గరుగుబిల్లి , ఫిబ్రవరి 15, మేజర్ న్యూస్:**



స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగ స్వామ్యులు కావాలని గరుగుబిల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ కలిశెట్టి ఇందుమతి అన్నారు. మండల కేంద్రంలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమములో భాగముగా గ్రామంలోని ఆయా వీధు ల్లో కార్యక్రమం యొక్క ఆవశ్యకత తెలియజేసేందుకుర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా పరిసరాలు పరిశుభ్రం చేసే కార్యక్రమమును చేపట్టడంతో పాటు కార్యక్రమం యొక్క ఆవశ్యకత తెలియజేసేం దుకు మానవహారం కార్యక్రమమును నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో సర్పంచ్ ఇందుమతి మాట్లాడుతూ పరిసరాలు పరిశు భ్రంగా ఉంటే ఎటు వంటి వ్యాధులు ప్రబలవని పేర్కొన్నారు. ఈకార్యక్ర మంలో గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ పాతిన భాస్కరరావు, కార్యదర్శి నారంశెట్టి కీర్తి, సచివా లయం సిబ్బంది గొర్లి భవాని, బొబ్బిలి అభినాష్, నందివాడ శ్రీకాంత్, అంగన్వాడీ వర్కర్లు పల్ల కృష్ణవేణి ,మహంతి పద్మ,మూడడ్ల స్వాతి,వెలుగు వి వో ఏ ఇజ్జురోతు గౌరి, తదితరులు పాల్గొన్నారు.

## చదువులో వెనుకబడిన విద్యార్థులపై
# ప్రత్యేక దృష్టి సారించాలి

**స్థానిక హైస్కూల్ ప్రధానో పాధ్యాయులు ఎస్ ఎల్ పాత్రుడు బోధనా%శీ%శాలకు సంబంధించిన అంశాలపై చర్చ రిసోర్స్ పర్సన్ బొత్స రవికుమార్**



**గరుగుబిల్లి,ఫిబ్రవరి15, మేజర్ న్యూస్:**
చదువులో వెనుకబడిన విద్యార్థులను ఉపాధ్యాయులు దత్తత తీసుకోవాలని మండల కేంద్రం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ ఎల్ పాత్రుడు అన్నారు.మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలల సముదాయం పరిధిలోని ఉపాధ్యాయులకు శనివారం బోధన అంశాలపై శిక్షణా కార్యక్రమంను నిర్వహించారు.ఈసందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఎస్ ఎల్ పాత్రుడు మాట్లాడుతూ చదువులో వెనుక బడిన విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి చారించాల్సి ఉందని పేర్కొన్నారు. సబ్జెక్ట్ లు వారీగా సిల బస్ ను సకాలంలో పూర్తి చేయాలని తెలిపారు. రిసోర్స్ పర్సన్ బొత్స రవికుమార్ మాట్లాడుతూ ఉపాధ్యా యులు విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన చేయాలని పేర్కొన్నా రు.ఈకార్యక్రమంలో ఆయా పాఠ శాలల ఉపాధ్యాయులు పాల్గొన్నా రు.

# రామమందిరం శంకుస్థాపన



**విజయనగరం టౌన్ , ఫిబ్రవరి15 , మేజర్ న్యూస్ :**
పూల్ భాగ్, పి.జె.కాలేజీ రోడ్ లో అయోధ్య బాలక్ రామమందిరం నకు శంకుస్థాపన జరిగింది. అయోధ్య బాలక్ రామమందిర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం 9.54ని.కు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. విగ్రహదాత తోట సత్యనారాయణ దంపతులు, ప్రముఖ వ్యాపారవేత్తలు బండారు చంద్రశేఖర్, పువ్వాడ శ్రీహరి దంపతులు మందిరంనకు శంకుస్థాపన చేశారు. ట్రస్ట్ అధ్యక్షులు కుసుమంచి సుబ్బారావు పర్యవేక్షణలో ఘనంగా ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. ప్రముఖవక్త రామకృష్ణనంద చేసిన ఆత్యాద్మిక ప్రవచనం "శ్రీమద్రామాయణం – భారతీయతత్వం" అందరినీ ఆకట్టుకుంది. ట్రస్ట్ ఏర్పాటు చేసిన రామసంకీర్తనలు, భజన గీతాలు పలువురినీ అలరించాయి. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కట్టమూరి చంద్రశేఖరరావు,దవళ సర్వేశ్వరావు, జి.సన్యాశినాయుడు, 2వ డివిజన్ కార్పొరేటర్ బండారు ఆనంద్, కుసుమంచి ప్రకాష్, మాచర్ల చంద్రశేఖర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో మన్యం జిల్లాకు 34 పథకాలు.

**పథకాలు సాధించిన క్రీడాకారులకు ఐటిడిఏ పీ వో అభినందనలు.**



**గుమ్మలక్ష్మీపురం, ఫిబ్రవరి 15 (మేజర్ న్యూస్).**
అనంతపురం జిల్లాలో ఈనెల 8,9 తేదీలో జరిగిన రాష్ట్ర స్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలలో మన్యం జిల్లా నుండి 22 మంది క్రీడాకారులు వెళ్లడం జరిగింది.ఈ క్రీడాపోటిలలో అన్ని విభాగాలకు చందన క్రీడాకారులు పాల్గొన్నారు.ఈ పోటీలలో మన్యం జిల్లా క్రీడాకారులు 34 పతకాలు సాధించడం జరిగింది. పతకాలు సాధించిన క్రీడాకారులకు పార్వతీపురం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ఆసుతోష్ శ్రీనివాస్టవ శనివారం అభినందించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధికారి శ్రీ వాత్సవ మాట్లాడుతూ, గిరిజన ప్రాంతం నుండి విద్యార్థులు రాష్ట్రస్థాయిలో పథకాలను సాధించడమే కాకుండా భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయికి వెళ్లి పథకాలను సాధించే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఆర్.కృష్ణవేణి, మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏ.విజయ్ భాస్కర్ రావు, మరియు సెక్రటరీ పీ.చంద్రమోహన్, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమం.



**పాయకరావుపేట ఫిబ్రవరి 15 మేజర్ న్యూస్.**
స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో భాగంగా శనివారం పాయకరావుపేట ఎంపీడీవో కార్యాలయాన్ని,పరిసరాలను అధికారులు,సిబ్బంది పరిశుభ్రం చేశారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సూపరిండెంట్ సి హెచ్ ఆర్ కే వర్మ,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## మునగపాకలో సినిమా షూటింగ్

**మునగపాక ఫిబ్రవరి 15 మేజర్ న్యూస్**



మండలంలో మునగపాక గ్రామంలో ప్రసిద్ధి చెందిన శ్రీ ముసలి తల్లి అమ్మవారి ఆలయం వద్ద ఫైవ్ ఎలిమెంట్ క్రియేషన్స్ వారి బ్యానర్ లో రూపొందుతున్న సినిమాకు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి,కర్రి సాయికృష్ణ ముఖ్యఅతిథిగా హాజరై హీరో హీరోయిన్లపై ముహూర్తపు షార్ట్ క్లాప్ కొట్టారు, ఈ సందర్భంగా సాయికృష్ణ మాట్లాడుతూ సినిమా ఒక శక్తివంతమైన మాధ్యమం అని, మంచి కథా బలం, కుటుంబ సమేతంగా చూడదగ్గ సినిమా అని అన్నారు, హీరో రాజేష్, హీరోయిన్ సృజన, దర్శకుడు నవీన్, నిర్మాత తేజస్, స్థానిక నాయకులు పెంటకోట విజయ్, పెంటకోట శ్రీరామ్ మూర్తి, దాడి శివ,తదితరులు పాల్గొన్నారు

## సి ఎం ఎ ఫలితాల్లో ఆర్ ఎస్ అకాడమి టాప్
### కీర్తి ప్రియకు జాతీయ స్థాయిలో 45 వ ర్యాంక్




**విజయనగరం టౌన్ , ఫిబ్రవరి15 , మేజర్ న్యూస్ :**
అవగాహన లేకపోయినా అన్ని తెలిసినట్లుగా మాట్లాడుతారు కొందరు. కొందరేంటి ఇప్పుడు దాదాపు అత్యధిక మంది తీరు ఇలాగే ఉంటుంది. గ్రామీణ ప్రాంతమైన పట్టణ ప్రాంతమైన చాలామంది ధోరణి ఇంతే. అదే కొంతమందికి స్ఫూర్తినిస్తుంది. ఏమైతేనేం ఇలాంటి మాటలే కీర్తి ప్రియకు ప్రేరణగా నిలిచాయి. ఆ అమ్మాయిలో చదివి తనేంటో నిరూపించుకోవాలన్నా పట్టుదలని కసిని పెంచాయి. ఈ కృషితోనే కీర్తి ప్రియ సీఎం ఏ పరీక్షల్లో జాతీయస్థాయిలో 45వ ర్యాంకు సాధించి రాష్ట్రంలోనే టాపర్ గా నిలిచింది. వివరాల్లోకి వెళితే నారాయణ కీర్తి ప్రియా శ్రీకాకుళం జిల్లా సోంపేట నివాసి. తల్లిదండ్రులు వెంకటరమణ పుష్పలత. తండ్రి ఎల్ఐసి ఏజెంట్గా పని చేస్తున్నారు. కీర్తి ప్రియ ఇంటర్లో ఎంపీసీ గ్రూపును ఎంచుకొని సోంపేట లోనే చదువు ముగించారు. ఉన్నతి విద్య ఏం చదవాలన్న విషయంలో తల్లిదండ్రులు కీర్తి ప్రియకు పూర్తి స్వేచ్ఛని ఇచ్చారు. ఇదే సందర్భంలో కీర్తి ప్రియా సిఏ వైపు మొగ్గు చూపింది. అంతేకాదు కంపెనీ సెక్రటరీ కోర్సు సీఎంఏ కోర్స్ కూడా చేయాలని అనుకుంది. ఇది తెలిసిన చుట్టుపక్కల వాళ్ళు బంధువులు ఆడపిల్లవు సిఏ సీఎంఏ ఏం చేస్తావు లే అంటో చులకనగా మాట్లాడారు. ఈ మాటలే కీర్తిప్రియలో పట్టుదలని పెంచాయి. దీంతో ఎక్కడ చదవాలి అన్న ఆలోచన మొదలైంది. ఇదే సందర్భంలో విజయనగరంలోని ఆర్ఎస్ అకాడమీ సీఏ సీఎంఏ సిఎస్ కోర్సులకు బలమైన పునాది వేస్తున్నట్లు తెలుసుకుంది. అంతేకాదు తమ సమీప బంధువు కుమారుడు ఒకరు విజయవాడలో పేరు మోసిన ఒక ప్రముఖ సి ఏ సంస్థలో చేరి అక్కడ సరిగ్గా చెప్పడం లేదని గ్రహించి మళ్లీ వెనక్కి వచ్చి విజయనగరంలోని ఆర్ఎస్ అకాడమీలో చేరారు. అంతేకాదు సిఏ లో విజయం సాధించారు. ఇది తెలుసుకున్న కీర్తి ప్రియ మరి ఇంకా ఆలోచించలేదు. కీర్తి ప్రియతో పాటు మరో ముగ్గురు కూడా వెనువెంటనే ఆర్ఎస్ అకాడమీలో చేరి సీఏ సీఎంఏ కోర్సులని అభ్యసించారు. కీర్తి ప్రియ కృషికి ఆర్ ఎస్ అకాడమి అధ్యాపకుల బోధన అభ్యాసన తోడైంది. సి ఎ సీఎంఏ లలో ఫౌండేషన్ కోర్స్ ను విజయవంతంగా పూర్తి చేసిన కీర్తి ప్రియ ఆ తరువాత అదే కోర్సులలో ఇంటర్ పరీక్షలకు హాజరయ్యింది. ఇటీవలనే సీఎం ఫలితాలు వచ్చాయి. ఈ ఫలితాల్లో కీర్తిప్రియ జాతీయస్థాయిలో 45వ ర్యాంకును సాధించింది. ఈ సందర్భంగా ఆర్ఎస్ అకాడమీ డైరెక్టర్ అంట్యా కుల రమేష్ తమ సంస్థ కార్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో కీర్తి ప్రియను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ర్యాంకులు రావడం తమ అకాడమీకి కొత్తేమీ కాదన్నారు. అభ్యర్థుల అభిరుచికి అనుగుణంగా శిక్షణ ఇవ్వడంతో పాటు ప్రత్యేక అభ్యాసనతో వారిని విజయపథం వైపు తీసుకెళ్లడమే ధ్యేయంగా తమ సంస్థ అధ్యాపకులు పనిచేస్తున్నారన్నారు. ఉత్తరాంధ్ర స్థాయిలోనే కాకుండా ఆటో కృష్ణాజిల్లా వరకు అనేకమంది అభ్యర్థులు తమ అకాడమీలో సిఏ సీఎంఏ సీఎస్ కోర్సులకు ప్రత్యేక శిక్షణ పొందుతున్నారన్నారు.

## పీహెచ్సీ లో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర



**పార్వతీపురం రూరల్ ఫిబ్రవరి 15 (మేజర్ న్యూస్):**
స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని బందులుప్పి పీహెచ్సీలో స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం పీహెచ్సీ వైద్యులు తిరుమలప్రసాద్, శ్రీకాంత్ ఆధ్వర్యంలో శనివారం జరిగింది.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరిసరాలను పరిశీలన చేసి పారిశుభ్రంలో పాల్గొని సిబ్బందికి పరిశుభ్రతపై అవగాహన చేసి తదుపరి పారిశుధ్యం ప్రతి నెల 3వ శనివారం చేసి పరిసరాలను శుభ్రం చేయించమని సూచించారు. పరిసరాలు శుభ్రతగా ఉన్నప్పుడు ఎటువంటి ఆరోగ్య సమస్యలు రాకుండా ఉంటాయని, అందుచేత ప్రతి ఒక్కరూ పరిసరాల్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.అదేవిధంగా కాన్పులగది, ల్యాబ్, మందులు గది, ఓపి రూమ్, వార్డులు, మొత్తం పరిశుభ్రత చేయించి, వైద్య సిబ్బంది కూడా పీహెచ్సీ పరిశుభ్రంగా ఉంచాలి వాటి వల్ల ఎటువంటి రోగాలు సోకువని వారి సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు శ్రీరాములునాయుడు, జయగౌడు, నాగమ్మ , వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

## ఆళ్ల సూర్యకాంతం కు నివాళులు




**మునగపాక ఫిబ్రవరి 15 మేజర్ న్యూస్**
మండలంలోగవర్ల అనకాపల్లి గ్రామానికి చెందిన ఆళ్ల సూర్యకాంతం ఇటీవల మరణించారు. ఆమె మనవడు ఎల్లపు సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం పెదకర్మ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల జనసేన పార్టీ అధ్యక్షులు టెక్కలి పరశురాం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమెకు నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, జన సైనికులు పాల్గొన్నారు.

## బాల బాలికలు సరికొత్త అధ్యాయాన్ని
# ప్రారంభించాలి

**చిన్నారుల సంరక్షణ మరియు సంక్షేమము పట్ల జువెనైల్ జస్టిస్ బోర్డు పనిచేస్తుంది**
**చెడు వ్యసనాలకు లోనవ్వకుండా వారికి కౌన్సిలింగ్ ఇప్పించడంలో జేజేబి పనిచేస్తుంది**
**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఆర్ సన్యాసినాయుడు**



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 15, మేజర్ న్యూస్ :**
బాలల రక్షణ, సంక్షేమం జువెనల్ జస్టిస్ బోర్డు పనితీరు పిల్లల పట్ల వ్యవహరిస్తున్న తీరును గురించి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఆర్ సన్యాసినాయుడు పేర్కొన్నారు. పిల్లల పట్ల పోలీస్ అధికారులు వారికి భయపెట్టే విధంగా కాకుండా దగ్గరగా తీసుకొని స్నేహపూర్వకంగా మెలగాలని పోలీసులకు సూచనలు ఇచ్చారు అలాగే పిల్లలకు అవసరమాకు టోల్ ఫ్రీ నెంబర్లు గురించి చట్టాలను గురించి ఈ మధ్యకాలంలో జరిగిన అమెండ్మెంట్లు గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొహిదీన్ జమరుత్ బేగం కమలుద్దీన్, మొదటగా అడిషనల్ జూనియర్, %ణజూఉ% కెవి రమణ, ప్రొటెక్షన్ ఆఫీసర్ మల్లేశ్వరరావు, అడ్వకేట్ జి ఇందిరా ప్రసాద్, పోలీసు అధికారులు పాల్గొన్నారు అలాగే ఫ్రీ లోక్ అదాలత్ సిట్టింగ్ నువ్వు ఏర్పాటు చేసి దీనిలో భాగంగా టాటా ఏఐజి జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ వారి దగ్గర నుంచి 12 కేసులు రాజీ చేశారు ఈ కార్యక్రమంలో భాగంగా మంచు జనార్ధన రావు ఇన్సూరెన్స్ అడ్వకేట్, ఎన్ని సూర్య రావు మరియు పిటిషనర్ అడ్వకేట్లు పాల్గొన్నారు.

## ఎన్.డి.పి.ఎస్.కేసుల్లో నిందితులు
# ఖచ్చితంగా శిక్షింపబడాలి

**జిల్లా ఎస్పీ వకుల్ జిందల్**




**విజయనగరం క్రైం , ఫిబ్రవరి16 , మేజర్ న్యూస్ :**
నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్స్టేన్స్ (ఎన్.డి.పి.ఎస్) చట్టం ప్రకారం నమోదైన కేసుల్లో నిందితులు ఖచ్చితంగా శిక్షింపబడే విధంగా దర్యాప్తు అధికారులు ఆయా కేసుల్లో దర్యాప్తును విజయవంతంగా పూర్తి చేయాలని, అందుకు అనుగుణంగా చట్టంలోని విధి, విధానాలను పాటించాలని పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు.
ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ – ఎన్.డి.పి.ఎస్. చట్టం చాలా కఠినమైనదని, చట్టంలో పొందుపర్చిన విధి, విధానాలను దర్యాప్తు అధికారులు పాటిస్తే, ఆయా కేసుల్లోని నిందితులు ఖచ్చితంగా శిక్షింపబడే అవకాశం ఉందన్నారు. గంజాయి, డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణ, వినియోగం, విక్రయాలకు పాల్పడే నిందితులు కఠినంగా శిక్షింపబడితేనే ఈ తరహా నేరాలకు అడ్డుకట్ట వేయగలమన్నారు. చట్టంలో పొందుపర్చిన విధి, విధానాలను దర్యాప్తు అధికారులు అర్థం చేసుకోవాలన్నారు. ఈ కేసుల్లో దర్యాప్తు అధికారులు ఏ చిన్న తప్పు చేసినా, నిందితులు శిక్షల నుండి తప్పించుకొనే అవకాశం ఉంటుందన్నారు. కావున, దర్యాప్తు అధికారులు ఈ తరహా కేసులను దర్యాప్తు చేసేటప్పుడు విధి, విధానాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. కేసుల దర్యాప్తు చేయుటలో విధి, విధానాలను, మెళుకవల పట్ల అవగాహన కల్పించేందుకు విశాఖపట్నం డిఐజి గోపీనాథ్ జెట్టి ఆదేశాలతో ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని పోలీసు అధికారులకు నిర్వహించామన్నారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని పోలీసు అధికారులు సద్వినియోగం చేసుకోవాలని, ఎన్.డి.పి.ఎస్. చట్టం పట్ల అవగాహన కల్పించుకొని, కేసుల్లో నిందితులు శిక్షింపబడే విధంగా చూడాలన్నారు. న్యాయస్థానాల్లో ఇప్పటికే వీగి పోయిన కేసుల్లో పోలీసు అధికారులు దర్యాప్తు చేయుటలో చేసిన తప్పిదాలను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని, చట్టం పట్ల సంపూర్ణమైన అవగాహనను పెంచుకోవాలన్నారు. కస్టమ్స్, ఎక్సైజ్, సర్వీసు ట్యాక్స్ అప్పిలేట్ ట్రిబ్యునల్ సూపరిండెంట్ ఎ.రంగధాం మాట్లాడుతూ – ఎన్.డి.పి.ఎస్. చట్టం దర్యాప్తు అధికారులకు కొన్ని విధి, విధానాలను కల్పించిందని, వీటిని పాటిస్తూ ఎన్.డి.పి.ఎస్. కేసుల్లో దర్యాప్తు పూర్తి చేస్తే నిందితులు తప్పనిసరిగా శిక్షింపబడతారన్నారు. ఇందుకు దర్యాప్తు అధికారులు చట్టం పట్ల మంచి అవగాహన పొందాలన్నారు. కేసు నమోదు, ప్రాపర్టీ సీజర్, ఎఫ్.ఎస్.ఎల్. కు పంపడం, నిందితుల అరెస్టు, అభియోగ పత్రం దాఖలు, న్యాయ స్థానాల్లో సాక్ష్యాలను ప్రవేశపెట్టడం వంటి అంశాల్లో అధికారులు కొన్ని మెళుకవలను పాటించాలన్నారు. దర్యాప్తులో అధికారులు చేస్తున్న చిన్న తప్పిదాలు కారణంగానే నిందితులు శిక్షలు నుండి తప్పించుకుంటున్నరన్నారు. నిందితులు శిక్షింపబడేందుకు కేసును ఫ్రేమ్ చేయుటలో ఖచ్చితంగా విధి, విధానాలను అమలు చేస్తూ, డాక్యుమెంటేషను చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. ఎన్.డి.పి.ఎస్.చట్టం పట్ల అవగాహన కల్పించిన తరువాత పోలీసు అధికారులు వ్యక్తపర్చిన సందేహాలను ఎ.రంగధాం నివృత్తి చేసి, న్యాయస్థానాల్లో వ్యవహరించాల్సిన తీరు, కేసు దర్యాప్తులో పాటించాల్సిన నిబంధనలను, నియమాలను పోలీసు అధికారులకు వివరించారు. అనంతరం, వర్కుషాపులో పాల్గొని, చట్టంపట్ల అవగాహన కల్పించిన సెన్సాస్ట్ సూపరిండెంట్ ఎ.రంగధాంను అదనపు ఎస్పీ పి.సౌమ్యలత సాలువతో సత్కరించి, జ్ఞాపికను బహూకరించారు. ఈ వర్కుషాపులో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, డిఎస్పీలు ఎస్.రాఘవులు, జి.భవ్యరెడ్డి, ఎం.వీరకుమార్, పాడేరు డిఎస్పీ సహబాజ్ అహ్మద్, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాలకు చెందిన పలువురు సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు తక్షణమే పరిష్కారం
### -ఎమ్మెల్యే గొండు శంకర్

**శ్రీకాకుళం టౌన్, ఫిబ్రవరి 16, మేజర్ న్యూ౦**



: నియోజకవర్గంలో ప్రజలు వారి సమస్యలను నేరుగా తమ దృష్టికి తేవాలని సమస్య పరిష్కరించే విధంగా చర్యలు చేపడుతున్నామని శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్ అన్నారు. శనివారం తన క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు శ్రీకాకుళం గార శ్రీకాకుళ పట్టణంలోని ప్రజలు నేరుగా వచ్చి తమ సమస్యలను విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు సమస్యలు తమ దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులు సంప్రదించి సమస్య పరిష్కరించే దిశగా ప్రయత్నాలు చేస్తామని ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. కూటమి ప్రభుత్వములో ప్రజా సమస్యలకే పెద్దపీట వేస్తున్నామని, ఎవరికి ఏ సమస్య వచ్చినా నిరభ్యంతరంగా వారి సమస్యలను తెలపవచ్చని తక్షణమే చర్యలకు ఆదేశాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని, సమస్యలు పరిష్కారం వెంటనే జరుగుతుందని తెలిపారు. సమస్యలు పరిష్కరించడంతో ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు ఈ ప్రజా దర్బార్ కు అధిక సంఖ్యలో ప్రజల వచ్చి సమస్యలపై వినతలు సమర్పించారు

## కలెక్టర్ సుడిగాలి పర్యటన

**పారిశుధ్యం ఇంకా మెరుగుపడాలి - ప్రజల భాగస్వామ్యంతో ముందుకెళ్లాలి**
**పార్వతిపురం రూరల్ ఫిబ్రవరి 15 (మేజర్ న్యూస్):**





గ్రామస్థాయిలో పారిశుధ్యం ఇంకా మెరుగుపడాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ప్రధానంగా ప్రజల భాగస్వామ్యంతోనే ముందుకు వెళ్లాల్సి ఉందని జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ అన్నారు. శనివారం మండలంలోని పెద్ద బండపల్లి , దెబ్బ గుడ్డి వలస గ్రామాల్లో కలెక్టర్ సుడిగాలి పర్యటన చేశారు. తొలితా పెద్ద బండపల్లి గ్రామాల్లో ప్రధాన వీధుల్లో కాలినడకన పర్య టిస్తూ పారిశు ధ్యం చేసి ఒక దశలో అసహనానికి లోనయ్యారు కాలువల్లో పూడికలు నిండిపోవడంతో అసలు పారిశుధ్య పనులు జరుగుతున్నాయా అని అధికార యంత్రంపై ఆగ్రహం వ్యక్తం చేశారు ప్రజలతో మాట్లాడుతూ మహిళలు పారిశుధ్యం పట్ల శ్రద్ధ చూపాలని గ్రామాల్లో వస్తున్న పారిశుద్ధ కార్మికులకు తడి చెత్త పొడి చెత్తను వేరు చేసి ఇవ్వాలని అలాగే గ్రామ సమీపంలో ఉన్నటువంటి చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రం ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ప్రధానంగా ప్రతి ఒక్కరు మరుగుదొడ్లు ఉపయోగించాలని బహిరంగ మలమూత్ర విసర్జన మూలంగా రోగాలు వస్తాయని అవగాహన కల్పించారు. పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉండాలని స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర అడుగులు వేయాల్సి ఉందని పిలుపునిచ్చారు అలాగే దెబ్బకు వలస గ్రామంలో పర్యటించి ఇటీవల నూతనంగా నిర్మించిన గోకులాలను సందర్శించి రైతులతో ముచ్చటించారు భూ సంపదను పెంపొందించుకోవాలని భూగర్భ జలాలను పెంచేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతుగా ఇంకుడు గుమ్మలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

# ఇంటర్మీడియట్ పరీక్షల్లో విద్యార్థులకు సంపూర్ణ ఏర్పాట్లు చేయండి

## :రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు సీతారాం



**శ్రీకాకుళం టౌన్, ఫిబ్రవరి 16, మేజర్ న్యూస్:** వచ్చే నెల 1 నుండి 20 వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు జరగనున్నాయి,దీనిలో భాగంగా శ్రీకాకుళం జిల్లాలో ఈ పరీక్షల్లో హాజరుకానున్న విద్యార్థులకు ఎటువంటి సౌకర్యవంతమైన ఏర్పాట్లు చేస్తున్నారో తెలుసుకునేందుకు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారులతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం శనివారం పట్టణంలోని ఆర్ట్స్ కాలేజీ ప్రాంగణంలోగల ఆర్ ఐఒ కార్యాలయంలో జిల్లా పర్యవేక్షణ అధికారి,పరీక్ష కమిటీ సభ్యులు, ప్రిన్సిపాళ్ళు,ఫ్లయింగ్ స్క్వాడ్,ఇతర శాఖల అధికారులతో భేటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా ఆర్ఐఒ,పి.దుర్గారావు సారథ్యం వహించారు, ఈ భేటీకి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు సీతారాం జిల్లా వ్యాప్తంగా ఈ విద్యా సంవత్సరంలో ఎన్ని పరీక్షా కేంద్రాలు,జోన్లు ఏర్పాటు చేశారు,హాజరవుతున్న విద్యార్థుల సంఖ్య ఎంత,వీరిలో బాలికలు,బాలురు ఎంతమంది,ఎన్ని ప్రభుత్వ కళా శాలలు,ఎన్ని ప్రైవేటువి కేటాయించారు,సంపూర్ణ సదుపాయాల ఏర్పాటులో భాగంగా త్రాగు నీటి సదుపాయం, చక్కని వెలుతురు,పరిశుభ్రవంతమైన మరుగు దొడ్లు,ఫ్యాన్లు,సరిపడినన్ని బెంచ్ లు,కుర్చీలు ఏర్పాటు చేసేలా సంభందిత కళాశాలల యాజమాన్యాలతో సమావేశం ఏర్పాటు చేశారా,పరీక్షలు జరగనున్న కేంద్రాల పరిధిలో విద్యుత్ సమస్యలు లేకుండా,సాంకేతిక సమస్యలు తలెత్తకుండా సంభందిత శాఖాధికారుల దృష్టికి తెచ్చారా,అలాగే మారుమూల ప్రాంతాల్లోని కళాశాలలకు హాజరయ్యే విద్యార్థులకు రవాణా ఇబ్బందులు తలెత్తకుండా విరివిగా బస్ లు ఏర్పాటు చేసేందుకు ఆర్టీసీ అధికారులకు ముందస్తు ప్రణాళికలు అందజేశారా,ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పోలీసు శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చారా,పరీక్ష కేంద్రాల ప్రాంగణాల్లో ప్రాథమిక వైద్యంతో ముడిపడి ఉండేలా సరిపడా మందులతో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసేలా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారితో సంప్రదింపులు జరిపారా,సిసి కెమెరాలు ఎన్ని ఏర్పాటు చేస్తున్నారు,సమస్యాత్మక పరీక్ష కేంద్రాలున్నాయా,వాటిపై ఎటువంటి చర్యలు చేపడుతున్నారు,తదితర అంశాలపై సుదీర్ఘంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీతారాం మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణ,వారి సంక్షేమంలో భాగంగా ఈ వార్షిక పరీక్షల్లో వసతులు లేమి,ట్రాఫిక్ నిబంధనల ఇక్కట్లు,అనారోగ్య సమస్యలు,రోడ్ రవాణా ఇబ్బందులతో ఏ ఒక్క విద్యార్థి పరీక్షలను కోల్పోకుండా పూర్తి ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు జారీ చేస్తున్నామని అన్నారు,ఇప్పటికే తమ కమిషన్ చైర్ పర్సన్ కేసలి అప్పారావు సారథ్యంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు,పోలీసు ఎస్పీలకు వివిధ సూచనలు,సలహాలు,ఆదేశాలు జారీచేసినట్టు తెలిపారు. జిల్లా ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి పి.దుర్గారావు మాట్లాడుతూ పరీక్షల నిర్వహణకు సంబంధించి జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి తగు సలహాలు సూచనలు అందజేశారు అన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల నుండి మొదటి,రెండో సంవత్సరం విద్యార్థిని,విద్యార్థులు మొత్తం 75 పరీక్ష కేంద్రాల నుండి 40356 మంది,వీరిలో ఒకేషనల్ 2380 మంది హాజరవుతున్నారని,వీరిలో మొదటి ఏడాది 20389 మంది,రెండో ఏడాది 19967 మంది విద్యార్థులు ఉన్నారని వివరించారు,పర్యవేక్షణకు 1600 మంది ఇన్విజిలేటర్లు,1480 సీసీ కెమెరాలు అమర్చుతున్నామని వివరించారు,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సూచనలు,ఆదేశాలు అమలులో భాగంగా అన్ని పరీక్ష కేంద్రాల వద్ద సంపూర్ణ ఏర్పాట్లు జరిగేలా ప్రణాళికాయుత చర్యలతో పాటు అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో పరీక్షలను విజయవంతం చేస్తామన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జిల్లా పరీక్ష కమిటీ సభ్యులు భీమేశ్వర రావు,నారాయణ రావు,సింహాచలం,శ్యాం,వివిధ కళాశాలల ప్రిన్సిపాళ్లు,ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాల సభ్యులు,ఎం. వాసుదేవ కుమార్,కె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అందరి భాగస్వామ్యంతో స్వచ్ఛఆంధ్ర-స్వచ్ఛ దివాస్ విజయవంతం

**మండల ఈ వో పి ఆర్ డి ఎల్ గోపాలరావు**
**గొట్టివలసలో సర్పంచ్ బోను చంద్రినాయుడు ఆధ్వర్యంలో కార్యక్రమం**
**ఉల్లిభద్రలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ దివ్యలక్ష్మి**
**పాల్గొన్న కార్యదర్శులు సూరు శ్రీనువాసరావు, పి శిరీష....**



గరుగుబిల్లి ,ఫిబ్రవరి15, మేజర్ న్యూస్: అందరి భాగస్వామ్యముతో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్ కార్యక్రమం విజయవంత మవు తుందని మండల ఈ ఓ పి ఆర్ డి ఎల్ గోపాల రావు అన్నారు. మండల పరిధిలోని గొట్టివలస, ఉల్లిభద్ర, గ్రామపంచాయ తీల్లో శనివారం గ్రామ పంచాయతీల సర్పంచ్ లు బోను చంద్రినాయుడు, శెట్టి దివ్యలక్ష్మిల ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛదివాస్ కార్యక్రమము ను నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామములోని ఆయా వీధులలో ర్యాలీ నిర్వహిస్తూ కార్యక్రమం యొక్క ఆవశ్యకతను ప్రజలకు తెలియజేశారు. అదే విధంగా కార్య క్రమంపై ప్రజలకు మరింత అవగా హన కల్పించేందుకు మానవహారం కార్యక్రమమును నిర్వహించారు. శ్రమదానముతో పరిసరాలు పరి శుభ్రంచేసే కార్యక్రమమును చేపట్టా రు. అనంతరం జరిగిన సమావేశంలో ఈ వో పి ఆర్ డి గోపాలరావు మాట్లా డుతూ ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్య క్రమమును గ్రామపంచాయతీలో చేపడుతున్నామని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ బోను చంద్రినాయుడు మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలంటే ప్రజల సహకారం ఎంతో అవసరమని తెలిపారు. సర్పంచ్ శెట్టి దివ్యలక్ష్మి మాట్లాడుతూ పరిసరాలు పరిశు భ్రంగా ఉంటే ఎటు వంటి వ్యాధులు ప్రబలవని పేర్కొన్నారు. ఈకార్య క్రమంలో గ్రామపంచాయతీ కార్య దర్శులు సూరు శ్రీనివాసరావు, పువ్వల శిరీష సచివాలయ సిబ్బంది గంట జనార్ధనరావు, రెడ్డి కుంతి, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి రూ.1,62,000 చెక్కు అందజేత.



**పాయకరావుపేట ఫిబ్రవరి 15 మేజర్ న్యూస్.** మండలంలోని మాసాబ్ పేట గ్రామానికి చెందిన కంకిపాటి నాగ సత్యవతి ఇటీవలే ప్రైవేటు ఆసుపత్రిలో వైద్యం ( శస్త్ర చికిత్స) చేయించుకున్నారు.రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత సిఫార్సు మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రూ. 1,62,000 చెక్కును ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు చేశారు. మంజూరైన చెక్కును టిడిపి మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు శనివారం కంకిపాటి నాగ సత్యవతికి అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ కంకిపాటి వెంకటేశ్వరరావు,చింతకాయల రాంబాబు,కంకిపాటి గోవిందు,పసిగడుగుల వెంకటరమణ,బొలిశెట్టి అప్పారావు,వడ్డాది వాసు, కొంతం గంగారావు,కంకిపాటి నానాజీ పాల్గొన్నారు.

# అధికారుల అనాలోచిత నిర్ణయాలు సరి కావు...

## పి ఆర్ టి యు నాయకులు అమరాపు





**పార్వతీపురం రూరల్ ఫిబ్రవరి 15 (మేజర్ న్యూస్):** ఈ ప్రభుత్వం కొత్తగా క్లస్టర్ కాంప్లెక్స్ లో పెట్టి మధ్యాహ్నం ఒంటిగంట నుండి 5 వరకు షెడ్యూలు ఇవ్వడం జరిగినప్పటికీ, సాయంత్రం పూట 5 గంటలకి అటెండెన్స్ (హాజరు) వేయటం ఉపాధ్యాయులు యాప్ లోకి వెళితే 5:30 తర్వాత మాత్రమే 18 పడుతుందని తెలియజేయడము సమంజసం కాదని పిఆర్టియు రాష్ట్ర నాయకులు అమరపు సూర్యనారాయణ దీని మూలంగా ఉపాధ్యాయులు అవస్థలకు లోన్ అవుతున్నారని వాపోతున్నారు. అధికారులు ఏం ఆలోచిస్తున్నారో అర్థం కావడం లేదని ..? శనివారం ఒక్కరోజే ఇచ్చిన సమయానుగుణంగా మూడుసార్లు అటెండెన్స్ వేయమని చెప్పడము దానికి తగ్గట్టుగా యాప్ లో అవకాశం లేకపోవడం బాధాకరమని ఇటువంటి సాంకేతిక లోపాలను సవరించిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఉపాధ్యాయులు బాధపడుతూ ఐదుకు కాంప్లెక్స్ అయిపోయిన 5:30 వరకు అటెండెన్స్ కోసం ఎదురు చూడడం , పాఠశాల మైదానం అంతా మొబైల్ సిగ్నల్ కోసం ప్రొడక్షన్ చేయడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న స్కూల్ కాంప్లెక్స్ లోనైనా సరైన విధానాన్ని అవలంబించమని పి ఆర్ టి యు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు అధికారులను కోరారు.

# తోటపల్లి శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**పలు ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో తరలి వచ్చిన భక్తులు**
**ఈవో వి వి సూర్యనారాయణ వెల్లడి**
**దాతల సహకారంతో అన్న ప్రసాద వితరణ... ఈ వో సూర్యనారాయణ**





**గరుగుబిల్లి, ఫిబ్రవరి15, మేజర్ న్యూస్:** పార్వతీపురం మన్యం జిల్లా మండల పరిధిలోని తోటపల్లి గ్రామం లో వేంచేసి ఉన్న ప్రముఖ పుణ్య క్షేత్రం ఉత్తరాంధ్రలో చిన తిరుపతిగా పేరుగాంచిన తోటపల్లి శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం భక్తులతో కిటకిటలాడింది. ఈసంద ర్భంగా పలు ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీవెంకటేశ్వరస్వామి మరియు, పద్మావతి అమ్మవార్లలకు ప్రత్యేక పూజలు జరిపారు. ఉదయం సుప్రభా తసేవ, ఆరాధన, మంగళశాసన%శీ%లు, విశేషహోమ%శీ%లు, తదితర పూజా కార్యక్ర మాలను ఆలయ ప్రధాన అర్చకులు వి వి అప్పలాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు. అనం తరం భక్తులకు సర్వదర్శనం కార్య క్రమానికి అనుమతించారు. ఈసంద ర్భంగా పలు ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీవెంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు జరిపారు. అదే విధ%శీ%గా దాతల సహకారంతో భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించామని దేవస్థానం కార్యనిర్వహణాధికారి వి వి సూర్య నారాయణ వెల్లడించారు. ఈకార్య క్రమంలో దేవస్థానం సిబ్బంది గంట శ్రీధర్ నాయుడు ,పెడారపు పోలి రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజనీర్స్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ.



**గుమ్మలక్ష్మీపురం, ఫిబ్రవరి 15 (మేజర్ న్యూస్).** ఏపీ ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్స్ అసోసియేషన్ క్యాలెండర్ మరియు డైరీలను కురుపాం ఆర్డబ్ల్యూఎస్ డీఈ నాగేశ్వరరావు, ఆధ్వర్యంలో శనివారం కురుపాంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిఇ నాగేశ్వరరావు మాట్లాడుతూ తమ ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్ల అసోసియేషన్ డైరీలను, క్యాలెండర్లను ప్రతి ఏటా ముద్రించి ఆవిష్కరిస్తూ ఉంటున్నామని అన్నారు. ఈ మేరకు శనివారం 2025- 26 క్యాలెండర్లను డైరీలను ఆవిష్కరించామని అన్నారు. అనంతరం జిల్లాలో ఉన్న ఇంజనీర్ల సంఘం సమస్యలను భవిష్యత్తులో పరిష్కరించుకునే విధంగా కార్యక్రమాలను నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఇంజనీర్ల అసోసియేషన్ జిల్లా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఓ. ప్రభాకర్ రావు, వైస్ ప్రెసిడెంట్ కే. ప్రవల్లిక, ఆర్గనైజింగ్ సెక్రటరీ మహమ్మద్ గౌస్, ట్రెజరర్ బసవరాజు, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా నందీశ్వరుడి జాతర మహోత్సవాలు



**దుంబ్రిగుడ, ఫిబ్రవరి 15, మేజర్ న్యూస్:-** మండలంలోని కొర్రా పంచాయతీ కేంద్రంలో జరుగుతున్న నందీశ్వరుడి జాతర మహోత్సవాలు ఘనంగా జరిగింది. రెండు రోజులుగా జరుగుతున్న మహోత్సవాల భాగంగా ప్రత్యేక పూజలను గిరిజనులు ఆచరించారు. అనంతరం ఆలయ మైదాన ప్రాంగణంలో గిరిజన సంప్రదాయ నృత్యం థింసాను అస్వాదిస్తూ ఆనందంగా పండుగను జరుపుకుంటున్నారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించేందుకు ఆలయ కమిటీ ప్రతినిధులు ఏర్పాట్లు చేశారు. సర్పంచ్ అర్జున్, ఎంపీటీసీ సభ్యురాలు విజయ, ఉప సర్పంచ్ మాలిక్ తదితరులు పాల్గొన్నారు.

# 23వ రోజుకు చేరుకున్న దీక్ష



**దుంబ్రిగుడ, ఫిబ్రవరి15,మేజర్ న్యూస్:-** మండల కేంద్రంలోని ఏకలవ్య గురుకుల మోడల్ విద్యాలయానికి సాగు భూములు ఇచ్చిన బాధిత గిరిజనులు చేపట్టిన దీక్ష23వ రోజుకు చేరుకుంది. బాధిత గిరిజనులు డొంబు, రాంచందర్ మాట్లాడుతూ ఉపాధి కల్పిస్తామని అధికారులు హామినిచ్చి ఇప్పటికి ఏడేళ్లు కావస్తున్న ఉపాధి కల్పించకుండా విస్మరించడం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు. భూములు ఇచ్చిన తమకు కాకుండా బయట వ్యక్తులకు ఉపాధి కల్పించారని, ఇప్పటికైన అధికారులు ఉపాధి కల్పించాలని వారు వేడుకున్నారు.

# గొలుగొండ మండలంనకు జిల్లా కలెక్టర్ పర్యటన వాయిదా



**గొలుగొండ మండలం ఫిబ్రవరి 15 మేజర్ న్యూస్** గొలు గొంగడి మండలంలో జిల్లా కలెక్టర్ పర్యటన వాయిదా పడటంతో జిల్లా కలెక్టర్ వారికి భూ సమస్యలను తెలుపుకుందాం అని వచ్చిన రైతుల నుండి ఆర్ డి ఓ వి వి. రమణ తాసిల్దార్ పి శ్రీనివాసరావు రైతుల నుండి వినతి పత్రములు తీసుకునే కార్యక్రమం లో పప్పు శెట్టిపాలెం గ్రామ రెవెన్యూలో జరిగిన రీ సర్వేలో భూములు నమోదు ప్రక్రియ తప్పుడుగా నమోదు చేశారని ఆగ్రామానికి చెందిన రైతులు ఫిర్యాదు చేశారు గతంలో పనిచేసిన బదిలీపై వెళ్లిన గొలుగొండ మండలం డిటి ఆనంద్ సర్వేరు చినబాబు విఆర్ ఓ అప్పారావు వైసీపీ గ్రామ నాయకుడు కలసి పలువురు రైతులు జిరాయితి భూములను 22 /%ఖ% మార్పు చేసి సాగు రైతులు భూములపై అవతల పాల్పడ్డారని కావున గ్రామంలో భూములను ఫ్రీ సర్వే పై విచారణ చేపట్టాలని పంచాయతీ ఉపసర్పంచ్ నాకిరెడ్డి వరాల బాబు బంగారు బాబు లగుడు లచ్చుమ్మ నాయుడు గోకేటి అప్పలరాజు పలువురు రైతులు కలసి ఆర్డీవో వి వి రమణ వినతి పత్రములు అందజేశారు

# నూకాంబిక ఆలయ పరిసరాల్లో స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్.

## పరిసరాలను శుభ్రం చేసిన దేవదాయ ధర్మాదాయ శాఖ ఉద్యోగులు.





**అనకాపల్లి, ఫిబ్రవరి 15, మేజర్ న్యూస్:** ఉత్తరాంధ్ర ఇలవేల్పు అనకాపల్లి గవరపాలెంలో వెలసిన శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమం దేవదాయ ధర్మాదాయ శాఖ ఉత్తర్వులు ప్రకారం శనివారం ఆలయ ప్రాంగణమంతా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో ఉన్న తుప్పలను, పిచ్చి మొక్కలను తొలగించారు. ఆలయ పరిసరాల ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచాలని దేవాదాయ శాఖ ఉప కమిషనర్, ఆలయ ఈవో ఎన్ సుజాత సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేసి ఉన్నారు. అనంతరం పరిసరాల పరిశుభ్రత కొరకు ప్రతిరోజు కొంత సమయం కేటాయిస్తానని, నా వంతు కృషిగా స్వచ్ఛత కార్యక్రమాల కొరకు శ్రమదానం చేసి పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ సాధించే సంకల్పానికి కట్టుబడి ఉంటానని, నా తోటి వారికి కూడా స్వచ్ఛత కొరకు తడి చెత్త పొడి చెత్త వేరు చేయడంపై అవగాహన కల్పించడానికి ప్రయత్నిస్తానని మన ఆంధ్రప్రదేశ్ ను స్వేచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దేన్లుగా కృషి చేస్తానని ఆలయ సిబ్బందిచే ప్రతిజ్ఞ చేశారు.

# స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో ఎంపీడీవో



**మేజర్ న్యూస్ విమాడుగుల** స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛ దివా స్ కార్యక్రమంలో గొటివాడ అగ్రహారం గ్రామంలో ఎంపీడీవో అప్పారావు పాల్గొన్నారు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టుచున్న కార్యక్రమంలో ఒకటైన స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం ప్రతినెల మూడో శనివారం భాగంలో ముందుగా అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మాట్లాడుతూ అన్ని కార్యాలయంలో లోపల బయట చుట్టూ పరిసరాల పరిశుభ్రత చేసుకోవాలని ఆఫీస్ గోల్లపై పిచ్చి మొక్కలు తొలగించడం తడి చెత్త పొడి చెత్త కోసం ఆయన వివరించారు ఈ కార్యక్రమంలో మొక్కలు నాటారు ఈ కార్యక్రమంలో వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు

# పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం పదిలం

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సామల భాస్కరరావు వెల్లడి**
**స్వర్ణ ఆంధ్ర,స్వచ్ఛ ఆంధ్ర కార్యక్ర మంలో పాల్గొన్న డి ఎం అండ్ హెచ్ ఓ**
**పాల్గొన్న జిల్లా ప్రోగ్రా%శీ% అధికారులు డాక్టర్ జగన్మోహనరావు, డాక్టర్ ఎం వినోద్....**




**గరుగుబిల్లి,ఫిబ్రవరి15, మేజర్ న్యూస్:**

పరిసరాల పరిశుభ్రతతో వ్యాదులు వ్యాప్తి అరికట్టవచ్చని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ సామల భాస్కరరావు పేర్కొన్నారు. మండల పరిధిలోని రావివలస గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో శనివారం నిర్వహించిన స్వర్ణ ఆంద్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ భాస్కరరావు ఆసుపత్రి పరిసరాలు, ప్రాంగణాన్ని తనిఖీ చేసి పరిశుభ్రతా తీరు గమనించారు. వైద్యులు, సిబ్బందితో కలిసి ఆసుపత్రి ప్రాంగ ణంలో చెత్తను ఊడ్చారు. స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ నిర్వహించి,పరిశుభ్రత ఆవశ్యకతపై నినాదాలు చేశారు. ఆసుపత్రిలో బయోమెడికల్ వ్యర్థా లు,టాయిలెట్ల నిర్వహణ,శుభ్రత తీరు పరిశీలించారు. కలర్ కోడ్ బిన్స్ ను సక్రమంగా ఉపయో గించాలన్నా రు. వైద్య సేవలు అందిస్తున్న తీరు, రికార్డులు, ల్యాబ్,లేబర్ రూం తనిఖీ చేసారు. అనంతరం డాక్టర్ భాస్కర రావు మాట్లాడుతూ ప్రతీ నెల మూడ వ శనివారం స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించి పరిస రాల పరిశు భ్రత, ఆవశ్యకతపై ప్రజల్లో అవగాహన పెంపొందించా లన్నారు.అపరిశుభ్రమైన పరిసరాలు అనేక వ్యాదులను కారణమవు తాయని పేర్కొన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, గ్రామీణ ఆరోగ్య కేంద్రాలు,ఆసుపత్రులు ఎప్పటి కప్పుడు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. స్వచ్ఛ ఆంధ్ర జిల్లా ఆరోగ్య శాఖ నోడల్ అధికారి డాక్టర్ తెర్లి జగన్మోహనరావు మాట్లా డుతూ జిల్లా వ్యాప్తంగా 37 ప్రాథ మిక, 5పట్టణ ఆరోగ్య కేంద్రాలు మరియు గ్రామీణ ఆరోగ్య కేంద్రాల పరిధిలో శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలు నిర్వహిం చారన్నారు.ఈకార్యక్రమం వివరా లను ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రా ల సిబ్బంది నిర్దేశించిన యూజర్ ఐడి ద్వారా వెంటనే సాసా(ఎస్ ఏ ఎస్ ఏ) యాప్ లో నమోదు చేయాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారులు డాక్టర్ తెర్లి జగన్మోహన రావు, డాక్టర్ ఎం. వినోద్, వైద్యాధి కారి డాక్టర్ కె. కార్తీక్, కార్యాలయ డెమోలు యోగీశ్వరరెడ్డి, సన్యాసి రావు, సూపర్వైజర్స్ ప్రకాష్, సన్యాసమ్మ , గుంట్రెడ్డి సురేష్ కుమార్ తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ధ్వజస్తంభము నిర్మాణమునకు 5 లక్షల విరాళం



**మునగపాక ఫిబ్రవరి 15**

మండలంలో తిమ్మరాజుపేట గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ శ్రీ శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం లో భాగంగా ఆలయ ధ్వజ స్థంభం ఏర్పాటుకు అయ్యే 5 లక్షల రూపాయిలను గ్రామ సర్పంచ్ శ్రీమతి భీ మి శెట్టి మంగ లక్ష్మీ కృష్ణారావు మరియు వారి కుమారుడు %=జుజూ% పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ భీ మి శెట్టి ఉమా శంకర్ విరాళంగా ప్రకటించారు. విరాళంగా ప్రకటించిన 5 లక్షల రూపాయిలలో ఒక లక్షా డెబ్బై వేల రూపాయలను కుటుంబ సమేతంగా ఆలయ ప్రాంగణంలో నిర్మాణ కమిటీ వారికి అందజేశారు. కార్యక్రమంలో తిమ్మరాజు పేట గ్రామ సర్పంచ్ శ్రీమతి మంగ లక్ష్మీ కృష్ణారావు దంపతులు, డాక్టర్ ఉమా శంకర్, కీర్తి శ్రీ దంపతులు వారి పిల్లలు హెూతన్ రిత్విక్ చారుశ్రీ రోహిణీలు పాల్గొన్నారు

# ఉపాధి పనులు ను పరిశీలిస్తున్న ఎంపీడీఓ భాస్కర రావు.!



**మెరకముడిదాం ఫిబ్రవరి 15 మేజర్ న్యూస్.**

గొట్టిపల్లి పంచాయితీలో కొండ నుంచి రామరాజ చెరువు ఫీడర్ ఛానల్ ఉపాధి హామీ పనులు ను మెరకముడిదాం మండల పరిషత్తు అభివృద్ధి అధికారి గొర్లె. భాస్కర రావు శనివారం పరిశీలించారు. 2.30 వేల రూపాయల అంచనా విలువతో చేపట్టిన చానల్ పనులు పనితీరును ఆ శాఖ ఈ.సి నరేంద్ర తో కలిసి మస్తరు వెరిఫికేషన్ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. వేతనదారులు కు గిట్టుబాటు వేతనం అందేలా ఫీల్డ్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్ మోటివేషన్ చేయాలని సూచించారు. ముందుస్తు కొలతలు ఇచ్చి వేతన దారులతో కొలతల సరిపడే పని చేయించే బాధ్యతను ఫీల్డ్ అసిస్టెంట్ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ భాస్కర రావు, ఈ.సి అల్లెన. నరేంద్ర కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ అప్పల నాయుడు పాల్గొన్నారు.

# జాలంపల్లి ఎంపీపీ స్కూల్ లో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ ది వాస్

**మేజర్ న్యూస్ వి మాడుగుల**



స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ ది వాస్ కార్యక్రమంలో ఎంపీపీ స్కూల్లో కార్యక్రమ నిర్వహించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పి ఎల్ సతీష్ కుమార్ వెల్ఫేర్ అసిస్టెంట్ య రమేష్. ఫిషరీస్ అసిస్టెంట్ జి శ్రీనివాసరావు ఎం ఎల్ హెచ్ పి. పి వసంత గ్రామపంచాయతీ సర్పంచ్ దారా మల్లేశ్వరి చిన్ని మాజీ ఎంపీటీసీ బాణం భీమున్నదొర. మాజీ సర్పంచ్ పల్లా శ్రీనివాసరావు ఎంపీపీ స్కూల్ హెచ్ ఎం కె అనంతలక్ష్మి స్కూల్ టీచర్ కె రమేష్ బాబు అంగన్వాడీ టీచర్స్ ఏ యన మ్ పూర్ణ మనీ ఆశాలు తదితరులు పాల్గొన్నారు పంచాయతీ కార్యదర్శి సతీష్ కుమార్ మాట్లాడుతూ తడి చెత్త పొడి చెత్త వేరు చేయాలి పరిసరాలు పరిశుభ్రతగా ఉంచాలని

# రోడ్డు భద్రత గురించి ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలి.

**ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో రోడ్డు అండ్ సేఫ్టీ కార్యక్రమం నిర్వహణ.**





**గుమ్మలక్ష్మీపురం, ఫిబ్రవరి 15 (మేజర్ న్యూస్).**

గుమ్మలక్ష్మీపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆంధ్ర యూనివర్సిటీ వారి ఆదేశాలు మేరకు శనివారం రోడ్ అండ్ సేఫ్టీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీ వరం మాట్లాడుతూ, గత కొన్ని రోజులుగా రోడ్డు అండ్ సేఫ్టీ పైన సెమినార్స్, పోస్టర్ మేకింగ్, ఎస్సే రైటింగ్, వక్తృత పోటీలను కళాశాల విద్యార్థులకు నిర్వహించామని అన్నారు. ఈ మేరకు శనివారం రోడ్ అండ్ సేఫ్టీ కార్యక్రమంలో ముగింపు రోజు సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు అందరినీ ఎల్విన్ పేట వరకు ర్యాలీ గా వెళ్లి , ప్రజలకు మరియు పరిసర ప్రాంత ప్రజలందరికీ రోడ్లపై ప్రమాదాలు, మరియు రోడ్డు భద్రత విషయాలపై అవగాహన కల్పిస్తూ మానవహారాన్ని నిర్వహించామని అన్నారు. రోడ్లపై సంచరించేటప్పుడు తగు మేరకు జాగ్రత్తలు పాటించాలని అన్నారు. రోడ్లపై వెళ్లేటప్పుడు ప్రమాదాలకు తావివ్వకుండా వాహనాలను నడపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డి.రామయ్య, ఐక్యూఏసీ మెంబర్ కల్పన, కంప్యూటర్ అధ్యాపకులు అశోక్, ఇంగ్లీష్ అధ్యాపకుల కృష్ణ, రసాయన శాస్త్రాన్ని నిపుణులు చిన్న రావు, తదితరులు పాల్గొన్నారు.

# లింగం రవిబాబు ఇక లేరు

**విజయనగరం టౌన్ , ఫిబ్రవరి 15, మేజర్ న్యూస్**



: హుజూర్ హజరత్ సూఫీ సద్గురువు మొహమ్మద్ అతావుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ బాబా వారి ప్రియ శిష్యులు, అంతరంగీకులైన ప్రముఖ న్యాయవాది, మానవతావాది, ఎల్బిఆర్ ట్రస్ట్ వ్యవస్థాపక ట్రస్టీ లింగం రవీంద్రబాబు(రవి బాబు) శు క్రవారం అర్ధరాత్రి కన్ను మూసారు. గత పదిహేను రోజులుగా తీవ్ర అస్వస్థతతో విశాఖలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రవిబాబు శు క్రవారం రాత్రి సుమారు 11.45 ప్రాంతంలో తుది శ్వాస విడిచారు. ఆయన భౌతిక కాయాన్ని విజయనగరం పాత బస్టాండ్ సమీపంలోని వారి స్వగృహానికి తీసుకు వచ్చారు. బంధువులు, శ్రేయోభిలాషులు, మిత్రుల సందర్శనార్థం ఉంచి ఆదివారం ఉదయం 12 గంటల లోపు రోటరీ స్వర్గధామంలో అంత్యక్రియలు నిర్వహిస్తారు. రవిబాబుకు భార్య పద్మ, ఇద్దరు కుమారులు(పెద్ద కుమారుడు 2020 లో కాలం చేసారు)చిన్న కుమారుడు కిరణ్, అక్క అన్నపూర్ణ, తమ్ముడు శరత్ బాబు ఉన్నారు. చీమలపాడు అతావుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ బాబాకి రవిబాబు అత్యంత ప్రియ శిష్యుడు. ఆయనతో కలిసి దాదాపు నాలుగు దశాబ్దాల పాటు ప్రయాణం చేసి, బాబా చేసే అన్న సమారాధనలో సేవలందించారు. తండ్రి భోగేశ్వర రావు పేరిట ట్రస్ట్ ను ఏర్పాటు చేసి రవిబాబు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. తనతో చిన్న నాటి నుంచి చివరి మజిలీ వరకు ప్రాణ స్నేహితులుగా ప్రయాణం చేసిన రవిబాబు లేరన్న బాధ తనను తీవ్రంగా కలచి వేస్తోందని సీనియర్ జర్నలిస్టు ఎలిశెట్టి సురేష్ తమ అవేదన వ్యక్తం చేశారు. బాబా శిష్యులుగా తన ఆధ్యాత్మిక జీవన ప్రయాణాన్ని పరిపూర్ణం చేసిన గొప్ప సేవకుడు రవిబాబు అని అతావుల్లా బాబా కుమారులు ఖాజా బాబు, ఖలీల్ బాబు, జాఫర్ బాబులు అన్నారు. ఆయన బాబా సన్నిధికి చేరారన్న విశ్వాసాన్ని వారు వ్యక్తం చేశారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం.




**గుమ్మలక్ష్మీపురం, ఫిబ్రవరి 15 (మేజర్ న్యూస్).**

గుమ్మ లక్ష్మీపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీవరం మాట్లాడుతూ, తడి చెత్తను పొడి చెత్తను వేరుచేసి పర్యావరణాన్ని రక్షించాలని, విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులకు ఇటువంటి కృత్యాలపై అవగాహన ఉండాలని అన్నారు. మన ఇంటి చుట్టూ పరిసరాలను కళాశాల పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటే పరిశుభ్రమైన వాతావరణం ఏర్పడుతుందని అన్నారు. మన చుట్టూ వాతావరణం ఆహ్లాదకరంగా ఉంటే ఆరోగ్యంగా ఉంటామని అన్నారు. అనంతరం కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డి.రామయ్య, ఎన్ఎస్ఎస్ 1,2 యూనిట్స్ కోఆర్డినేటర్స్ ఆలుగు శ్రీవాణి మాట్లాడుతూ, స్థానికంగా నివసిస్తున్నటువంటి ప్రజల దగ్గరికి వెళ్లి తడిచెత్తను పొడిచెత్తను వేరుచేసి ప్రత్యేకమైనటువంటి డస్ట్ బిన్స్ లలో వేయాలని సూచించారు. ఈ విధంగా చేసినట్లయితే పరిసరాలు బాగుంటాయని, ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్యూ ఏసీ సభ్యులు కల్పన, మ్యాథ్స్ అధ్యాపకులు తులసి, అధ్యాపక బృందంతో పాటు కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్స్ వన్ అండ్ టు కోఆర్డినేటర్స్ పాల్గొన్నారు.

# రహదారి భద్రతా మాసోత్సవాలు ముగింపు వేడుక



**శ్రీకాకుళం టౌన్, ఫిబ్రవరి 16, మేజర్ న్యూస్**

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ శ్రీకాకుళం 1డిపో లో రోడ్డు బద్రతా మాసోత్సవాల ముగింపు ఉత్సవాళలో భాగముగా శ్రీకాకుళం 1డిపో లో ముగింపు సభను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భముగా శ్రీకాకుళం జిల్లా ప్రజా రవాణా అధికారి . ఏ. విజయకుమార్ మాట్లాడుతూ రోడ్డు భద్రతా ప్రతీ ఒక్కరి బాధ్యత అని తెలియచేసారు. ఈ కార్యక్రమం లో భాగముగా శ్రీకాకుళం, టెక్కలి, పలాస డిపోలో ఎక్కువ కాలం ప్రమాద రహిత డ్రైవర్స్ గా ప్రతిభ కనపరిచిన డ్రైవర్లకు ప్రశంసా పత్రాలు, నగదు బహుమతులు అందచేశారు.ఈ కార్యక్రమం లో శ్రీకాకుళం రీజినల్ ట్రాన్స్పోర్ట్ అధికారి ఎం. న్. మ్. రాజు , శ్రీకాకుళం టౌన్ డీస్పీ వివేకానంద ముఖ్యఅతిధులుగా,హాజరై ఆర్టీసీ డ్రైవర్ల సేవలను కొనియాడారు, మరియు ఆరోగ్యం, ఆహారపు అలవాట్లు పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం లో శ్రీకాకుళం 1,2 వ మరియు టెక్కలి, పలాస డిపో మేనేజర్లు, సూపర్వైజర్లు, కార్మిక నాయకులు, కార్మికులు, పాల్గొన్నారు. శ్రీకాకుళం జిల్లా డిపోలలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన డ్రైవర్లు బి. వి. ఆర్. మూర్తి,, బి. జి రావు, డి. రాజు,ల కు, ప్రశంసా పత్రాలు, కాష్ అవార్డు లు అందచేసినారు.

# పారశాల పరిశుభ్రత గురించి. ఉపాధ్యాయులు, విద్యార్థులు స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ



**తగరపువలస, ఫిబ్రవరి 15, మేజర్ న్యూస్ :**

స్థానిక ఒకటవ వార్డు జి.వి.యం. సి.ప్రాథమిక పాఠశాల బంగ్లామెట్ట నందు ఉపాధ్యాయులు రెడ్డిపల్లి అప్పలరాజు, నరహరిశెట్టి రమేష్, ఈగల సంజీవి, బుగత మల్లిక , చాత్రోపాధ్యాయులు హర ప్రియ, శృతి, గౌతమి, ఆయిషా తదితరులు పాఠశాల పరిశుభ్రత గురించి ఉపాధ్యాయులు, విద్యార్థులు స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ నిర్వహించారు. పాఠశాల పరిశుభ్రత,తడి- చెత్త, పొడి - చెత్త, మొక్కలను నాటడం మొదలైన అంశాలను విద్యార్థులకు వివరించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులచే స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర ప్రాధాన్యతను గురించి వివరించారు. పరిశుభ్రతపై నిర్వహించిన నాటకంలో మంచి ప్రదర్శన చేసిన విద్యార్థులను బహుమతులతో అభినందించారు.

# భీమిలి కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయమునకు రగ్గులు, దుప్పట్లు, పుస్తకాలు, వంట పాత్రలు, సామాగ్రి పంపిణీ



**భీమునిపట్నం, ఫిబ్రవరి 15, మేజర్ న్యూస్ :**

స్థానిక గొల్లల పాలెం లో ఉన్న కస్తూరీబా గాంధీ బాలికల విద్యాలయం లో చదువుతున్న 267మంది విద్యార్థినులకు రగ్గులు, దుప్పట్లు, ఒక్కొక్క పుస్తకం, పెన్స్ పంపిణీ చేసిన అపూర్వ హాస్పిటల్ డాక్టర్లు చిల్డ్రన్స్ స్పెషలిస్ట్ మూర్తి, గైనకాలజిస్ట్ శ్రీమతి సుందరి ఇదివరకు కూడా గ్రంథాలయ పుస్తకాలు, గ్రైండర్ 1, 1 బర్నర్ స్టౌవ్ 1, 2 బర్నర్స్ స్టౌవ్ లు 2, వంట సామగ్రి లో 25 కేజీల బిరియాని పాత్ర 1, 10కేజీల పాత్ర 1, 2 కళాయాలు,2 పల్లె%శీ%లు,4 బేసిన్లు,2 అన్నం హస్తాలు,2 కూర గరిటెలు,2 సాంబార్ గరిటెలు, 1 పూరి గరిటె, 1 కురిపి , చిన్న బేసిన్లు 4 కూడా ఈ డాక్టర్ దంపతులు విద్యాలయంకి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ మూర్తి మాట్లాడుతూ విద్యార్థినులు బాగా చదవాలి, తమ పై తాము నమ్మకం కలిగి ఉండాలి, ఏదైనా అనారోగ్య సమస్య వస్తే తనను సంప్రదించమని చెప్పారు. డాక్టర్ సుందరి మాట్లాడుతూ విద్యార్థినులు అందరూ బాగా చదివి కుటుంబాలకు,సమాజానికి ఉపయోగకరంగా ఉండాలని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రత గురించి కూడా వివరించారు.ఈ కార్యక్రమంలో భాగంగా డాక్టర్లు వసతి గృహం లో ఉన్న గదులు, వంటశాల,బాత్రూమ్ లు పరిశీలించారు. విద్యాలయంలో చదువుతున్న విద్యార్థినుల కొరకు, డాక్టర్ దంపతులు చేస్తున్న సేవా కార్యక్రమాలను బట్టి విద్యాలయం ప్రిన్సిపాల్ శ్రీమతి గంగా కుమారి వారికి కృతజ్ఞతలు మరియు అభినందనలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో రైమున్నిషా , కుమారి,విద్యాలయం సిబ్బంది,విద్యార్థినులు పాల్గొన్నారు.



# నూతన విద్యా విధానానికి శ్రీకారం
# సృజనాత్మకత విధానంలో బోధన



**తగరపువలస, ఫిబ్రవరి 15, మేజర్ న్యూస్ :**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చిట్టివలస ప్రధానోపాధ్యాయుడు పొట్నూరు మురళీమోహనరావు ఉపాధ్యాయులలో నూతన విద్యా విధానానికి తగినట్లుగా మారుతున్న కాలానుగుణంగా ఎలా బోధించాలో పాఠశాల సముదాయ కార్యక్రమంలో మండలంలోని అన్ని యాజమాన్య పాఠశాలల ఉపాధ్యాయులకు మధ్యాహ్నం ఒంటిగంట నుండి ఐదు గంటల వరకు శిక్షణ నివ్వడం జరిగిందని తెలియజేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిట్టివలస ప్రధానోపాధ్యాయుడు పొట్నూరు మురళీమోహన రావు ఆధ్వర్యంలో ఒకటి నుండి 10వ తరగతి బోధించు అన్ని తరగతుల ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. విద్యార్థులలో విద్యా ప్రమాణాలు, సామర్థ్యాలు పెంపొందించడం పాఠశాలలను బలోపేతం చేయడం తదితర అంశాలపై తర్ఫీదునివ్వడానికై ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. పాఠశాల సముదాయంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు రిసోర్స్ పర్సన్ లుగా వ్యవహరించారు. భీమునిపట్నం మండలంలో మొత్తం ఆరు పాఠశాలల సముదాయాలు ఏర్పాటు చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లక్ష్మీపురం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిట్టి వలస, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆర్. తాళ్లవలస, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిప్పాడ, ప్రభుత్వ ఉన్నత పాఠశాల భీమునిపట్నం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మంగమారిపేటలో స్కూల్ కాంప్లెక్సు లు ఏర్పాటుచేసి మండల పరిధి లోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయులకు ఇంటరాక్టివ్ ప్లాన్ ప్లాట్ ద్వారా శిక్షణను ఇచ్చారు. ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ .రోజామణి, వై .ఎస్ వి .వి .పి .డి .జె స్వామి, పి.బి.శ్రీనివాస్, సీఆర్పి తాటిపూడి. త్రినాధ్, ఎంఐఎస్ కోఆర్డినేటర్ ఎం. కుమారి తదితరులు పాల్గొన్నారు.

## గొలుగొండ మండలంలో
## కస్తూర్బా గాంధీ బాలికల సందర్శించిన డి.ఎస్.పి పోతిరెడ్డి శ్రీనివాసరావు

**గొలుగొండ మండలం ఫిబ్రవరి 15 మేజర్ న్యూస్**





గొలుగొండ మండలంలో కస్తూరిబాయ్ గాంధీ బాలికల పాఠశాలను నర్సీపట్నం డి.ఎస్.పి పోతిరెడ్డి శ్రీనివాసరావు సందర్శించడం జరిగింది స్కూల్ విద్యార్థులు డి.ఎస్.పి శ్రీనివాసరావు కుపోక్స్ చట్టం పై అవగాహన కల్పించడం సైబర్ క్రైమ్ నేరాలపై విద్యార్థులు విద్యా దశలోనే చెడువసనాలకు అలవాటు కాకుండా మంచి నడవడితో విద్యతో అభ్యసించాలని విద్యార్థులకు సూచనలు చేసి చట్టాలపై అవగాహన మరియు టెన్త్ క్లాస్ పరీక్షలపై అవగాహన కల్పించడం జరిగినది ఈ సమావేశంలో గొలుగొండ పోలీస్ స్టేషన్ ఎస్ఐ పి రామారావు కస్తూర్బాయ్ గాంధీ బాలికల స్కూల్ ప్రిన్సిపల్ మరియు స్కూల్లో స్టాఫ్ మరియు విద్యార్థులు పాల్గొని ఉన్నారు

## గీత కార్మికులకు న్యాయం చేయండి

**- మద్యం సిండికేట్ పై దర్యాప్తు చేయండి . - - జిల్లా జాయింట్ కలెక్టర్ ఫిర్యాదు.**



**శ్రీకాకుళం ఫిబ్రవరి 15 మేజర్ న్యూస్:**

కల్లుగీత కార్మికులకు ఉప కులాలకు కేటాయించిన మద్యం దుకాణాలపై సిండికేట్ వ్యవహారంపై సంతబొమ్మాళి మండలం దండు గోపాల పురం లబ్బ శ్రీను జిల్లా జాయింట్ కలెక్టర్ కు శనివారంఫిర్యాదు చేశారు.కల్లుగీత కులం నకు చెందిన రిజర్వ్ కల్లుగీత కులాల మద్యం దుకాణాల టెండర్లలో జరిగిన అవకతవకలపై విచారణ జరిపి కల్లుగీత కులాల వారికి న్యాయం చేయుటగూర్చి ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలలో భాగంగా కళ్ళు గీత కులాల వారికి మద్యం దుకాణాల్లో 10 శాతం కేటాయించడం జరిగింది. మొన్నటి వరకు జరిగిన టెండర్లలో జిల్లాలో చాలా చోట్ల ముఖ్యంగా టెక్కలిలో ఇతర కులాల ప్రమేయం అనగా ఇది వరకే జనరల్ మద్యం దుకాణాలు పొంది వున్న స్థానిక సిండికేట్ వాళ్ళు మా సబ్సిడీ ని అక్రమ మార్గం లో పొందడానికి మా కళ్ళు గీత కులాల వ్యక్తులకు మాయమాటలు చెప్పి వారి దగ్గర క్యాస్ట్ సర్టిఫికెట్, ఆధార్ కార్డ్ మొదలగు డాక్యుమెంట్స్ తీసుకొని ఇతర కులాల వారు మా కళ్ళు గీత కులాల వారి పేరుతో ధరావత్తు నిమిత్తం డిమాండ్ డ్రాఫ్ట్ తీసి అప్లికేషన్స్ వేయడం జరిగింది. మీరు ధరావత్తు డిమాండ్ డ్రాఫ్ట్ లను పరిశీలిస్తే ఇతర కులాల వారే వారి అకౌంట్ నుండి డిమాండ్ డ్రాఫ్ట్ లు తీసి మా కళ్ళు గీత కులాల పేరుపై వేయడం జరిగినది. వారికి లాటరీలో దుకాణం వస్తే అప్లికేంట్ అయిన మా కళు ్ళ గీత కులాల వారికి 5000/-, 10000/- ఇచ్చి మిగతా సబ్సిడీ అమౌంట్ ను ఇతర కులాల వారు కాజేయడానికి మరియు మాకు కేటాయించిన షాప్ లను కూడా వారే సిండి కేట్ గా ఏర్పడి వ్యాపారం చేయుట కొరకు ఇలా చేయడం జరిగింది. ప్రభుత్వం సదుద్దేశ్యంతో మా కళ్ళు గీత కులాలు వారికి న్యాయం చేయాలని చూస్తే వీరు మమ్మల్ని ఇలా అన్యాయం చేస్తున్నారు.కావున పై విషయాలపై తక్షణమే లోతుగా విచారణ జరిపి విచారణలో ఇతర కులాల వారు ఉన్నట్లు తేలితే వారిపై తగు చట్టపరమైన చర్యలు తీసుకొని నిజమైన కళ్ళు గీత కులాల వారికి న్యాయం చేస్తారని మిక్కిలి వినయ పూర్వకంగా ప్రార్థిస్తున్నామని ఫిర్యాదులో పేర్కొన్నారు. స్పందించిన జాయింట్ కలెక్టర్ పరిశీలించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలియజేశారు.

## ఉమాగిరి చెరువులో ప్రైవేటు స్కూల్ బస్సు బోల్తా.

**ఐదుగురు విద్యార్థులకు గాయాలు.**
**25 మంది విద్యార్థులను రక్షించిన గ్రామస్తులు.**
**తప్పిన ఘోర ప్రమాదం - ఊపిరి పీల్చుకున్న తల్లి తండ్రులు.**



**పలాస/మందస,ఫిబ్రవరి 15 మేజర్ న్యూస్.**



మందస మండలం ఉమాగిరి సమీపాన 30 మంది విద్యార్థులతో వెళు ్తన్న ప్రైవేటు స్కూల్ బస్సు శనివారం అదుపు తప్పి చెరువులో బోల్తా పడింది.మందస వివేకానంద స్కూల్ న ం ం చి బైరిసారంగాపురం,బెల్లుపటియా,పెడంగో, బుడార్సింగి గ్రామాలకు చెందిన 30 మంది విద్యార్థులతో వెళుతుంది.కొత్తగా రోడ్డు నిర్మాణం జరుగుతుండగా,ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ ను తప్పించబోయి స్కూల్ బస్సు అదుపు తప్పి బోల్తా పడింది.ఈ ప్రమాదంలో బుడార్సింగి,పెడంగో గ్రామాలకు చెందిన ఐదుగురు విద్యార్థులు ఎన్ దీరాజ్,ఎన్ లోకేష్,పవిత్ర పట్నాయక్,హర్షిత, మహేష్ గౌడో లకు గాయాలయ్యాయి.సమాచారం తెలుసుకున్న ఉమాగిరి గ్రామానికి చెందిన సిస్టు బాబ్జి తో పాటు గ్రామస్తులు సంఘటన స్థలానికి చేరుకుని చెరువులో పడిన విద్యార్థులను రక్షించారు.108 వాహనం లో గ్రామస్తులు,పోలీసులు హరిపురం ప్రభుత్వ సామాజిక ఆసుపత్రికి తరలించారు.డాక్టర్ ఐశ్వర్య రాజ్యలక్ష్మి చికిత్స అందించారు.ఆసుపత్రి వద్దకు విద్యార్థుల తల్లిదండ్రులు చేరుకొని కన్నీరు మున్నీరుగా విలపించారు.సంఘటన స్థలానికి కాశీబుగ్గ డిఎస్పీ వి.వెంకట అప్పారావు,మందస ఎస్ ఐ కె కృష్ణ ప్రసాద్ తో పాటు మందస పోలీసులు చేరుకొని ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.ఈ ఘటన పై కేసు నమోదుచేసి దర్యాప్తు చేపడుతున్నామని మందస పోలీసులు తెలిపారు.

## గ్రామపంచాయతీలో ఆదర్శంగా ఉండాలి

రామభద్రపురం మేజర్ న్యూస్ గ్రామపంచాయతీలో పరిశుభ్రత పచ్చదనం తో పరిమిల్.విధంగా చర్యలు తీసుకోవాలని మండల ప్రత్యేక అధికారి జి ప్రశాంత్ కుమార్ కోరారు మండల పరిధిలో కొ ట్టకి గ్రామంలో 3వశనివారం స్వర్ణాంధ్ర సత్యాంధ్ర కార్యక్రమం భాగంగా ఆస్పత్రి ఆవరణలో పరిశుభ్రత పారిశుద్ధ్యం కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అపరిశుద్ధ్యం వాళ్ళ కలిగే నష్టాలు వివరించారు ముఖ్యంగా అంటూ వ్యాధులు ప్రబలడానికి ఈ అపరిశుధ్యమే ప్రధాన కారణమని తెలిపారు తడి చెత్త పొడి చెత్త హానికర చెత్త సేకరణ గురించి అవగాహన కల్పించారు గ్రామాల్లో ఉన్న అన్ని రకాలచెత్తను ఎస్ డబ్ల్యూ సీకి తరలించాలని సూచించారు ఈ సందర్భంగా వ్యక్తిగత సోక్పిట్స్ నిర్మాణాలు ప్రారంభించారు ఈ కార్యక్రమం ఎంపీడీవో రత్నం పిఓపిఆర్డి వెంకటరమణ ఏపీవో త్రినాధ రావు కొట్టకి పంచాయతీ కార్యదర్శి ఆకుల ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## 10 వ వార్డు లో ఆదర్శ్ ఫ్యామిలీ క్లినిక్ ప్రారంభం

**- ప్రారంభించిన తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి**



**ఆరిలోవ, ఫిబ్రవరి 15, మేజర్ న్యూస్**

జీవీఎంసీ, 10 వ వార్డు పాత డైరీ ఫారం సుందర్ నగర్ లో సూపర్ స్పెషాలిటీ క్లినిక్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తూర్పు నియోజకవర్గం వెలగపూడి రామకృష్ణ బాబు హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూఈ ప్రాంతంలో పేద ప్రజలు ఎక్కువగా ఉన్నారని వీరికి ఉపయోగపడేలా క్లినిక్ సేవలు ఉండాలని ఆకాంక్షించారు. వి ఎం ఆర్ డి ఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ క్లినిక్ అన్ని రకాల ప్రజలకు ఉపయోగపడాలని కోరారు. క్లినిక్ డైరెక్టర్ లు డాక్టర్. అఖిలేష్ మధు, డాక్టర్. హారిక చౌదరి మాట్లాడుతూ తమ ఆసుపత్రిలో అన్ని రకాల పరీక్షలతో పాటు అన్ని రకాల సేవలు అందుబాటులో ఉన్నాయని తక్కువ రుసుముతో చుట్టుపక్క ప్రజలకు సేవలందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో 10వ వార్డు కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మీ రాజశేఖర్, 18 వ వార్డు కార్పొరేటర్ మంగ వేణి పోలారావు, తెలుగుదేశం సీనియర్ నాయకులు పట్టాభి, ఒమ్మి సన్యాసిరావు, కాళ్ల శంకర్, మద్దిల రాజేష్, బుడుమూరి గోవింద్ , బలగ సుధాకర్ , ముగడ రాజారావు, గాడి సత్యం, మజ్జి రమణి పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఆర్ఐటిలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం




**ఆనందపురం ఫిబ్రవరి 15 మేజర్ న్యూస్**

ఆనందపురం మండలంలో నడింపల్లి సత్యనారాయణ రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాల శౌంత్యం నందు ఎన్ఎస్ఎస్ యూనిట్- ఎ , ఎస్ ఎస్ రాజా బ్యాంక్, వాసు ఇంటర్నేషనల్ బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో శనివారం మెగా రక్తదాన శిబిరం కళాశాలలో ఏర్పాటు చేశారు. సుమారు 118 యూనిట్ల బ్లడ్ ను స్టూడెంట్స్, స్టాఫ్ ఇవ్వడం జరిగిందని ప్రిన్సిపాల్ సీఎమ్ఓ మాట్లాడుతూ రక్తదానం అనేది ముగ్గురు వ్యక్తులకు ప్రాణదానం చేయడానికి ఉపయోగపడుతుందని ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శంభు ప్రసాద్ ,

సి ఎంవో డాక్టర్ సుబ్బరాజు, ఎన్ ఎస్ ఎస్ పి ఓ హరగోపాల్, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్స్ స్టూడెంట్స్ వాలంటీర్ ఇతర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పి యల్ పురం గ్రామ సచివాలయం సిబ్బందికి మెమోలు జారీ.

**పాయకరావుపేట ఫిబ్రవరి 15 మేజర్ న్యూస్.**

పని వేళల్లో గ్రామ సచివాలయం మూసివేశారు అనే కథనం నేటి దినపత్రిక సూర్య లో ప్రచురించబడినది. దీంతో పాయకరావుపేట ఎంపీడీవో కె. జయ ప్రకాష్ రావు స్పందించి పి ఎల్ పురం గ్రామ సచివాలయ సిబ్బందికి విషయం పై వివరణ కోరుతూ మెమోలు జారీ చేశారు.సచివాలయ సిబ్బంది మరియు పంచాయతీ కార్యదర్శి 24 గంటల్లో లిఖిత పూర్వకంగా పూర్తి వివరణ ఇవ్వాల్సిందిగా ఎంపీడీవో ఆదేశించారు.

## మీడియాలో గిరిజన దృక్పథాలు అంశంపై రెండు రోజుల జాతీయ వర్క్‌షాప్



**విజయనగరం టౌన్ , ఫిబ్రవరి15 , మేజర్ న్యూస్ :**

ఆంధ్రప్రదేశ్ కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం "మార్జిన్స్ టు మెయిన్ స్ట్రీమ్ : మీడియాలో గిరిజన దృక్పథాలు" అనే థీమ్ పై రెండు రోజుల జాతీయ వర్క్‌షాప్ నిర్వంహించింది. జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ విభాగం, సోషల్ వర్క్ విభాగం కలిసి నిర్వహించిన వర్క్‌షాప్ లో మీడియా ప్రొఫెషనల్స్, అకడమీషియన్లు, విద్యార్థులు పాల్గొని, ప్రధాన సమాచార మాధ్యమాల్లో గిరిజన సముదాయాల ప్రాతినిధ్యం గురించి చర్చించారు. ఈ కార్యక్రమాన్ని మఖన్లాల్ చతుర్వేది జాతీయ విశ్వవిద్యాలయం మాజీ వైస్ ఛాన్సలర్, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మాస్ కమ్యూనికేషన్ మాజీ డైరెక్టర్ జనరల్ ప్రొఫెసర్ కెజి సురేష్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ మార్జినలైజ్డ్ కమ్యూనిటీల స్వరాలను మీడియా ద్వారా ప్రసారం చేయడంలో మీడియా కీలక పాత్రను పోషించాల్సి ఉందని నొక్కి చెప్పారు. జర్నలిజంలో గిరిజనుల ప్రాతినిధ్యానికి మరింత సమగ్ర మరియు నైతిక విధానం అవసరమని అన్నారు. స్థానిక జ్ఞాన వ్యవస్థలు, సాంస్కృతిక గుర్తింపులను గౌరవించే కథనాలను రూపొందించాలని ఆయన పిలుపునిచ్చారు. హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ డీన్ ప్రొఫెసర్ శరత్ చంద్ర బాబు తన అధ్యక్ష ఉపన్యాసంలో, గిరిజనుల దృక్పథాలపై అర్థవంతమైన అకాడెమిక్ చర్చలను ప్రోత్సహించడంలో విశ్వవిద్యాలయం నిబద్ధతను పునరుద్ఘాటించారు. మీడియా నిరూపణలు గిరిజన సముదాయాల యొక్క నిజమైన జీవిత వాస్తవికతలను ఖచ్చితంగా ప్రతిబింబించడం యొక్క ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు. సిజినెట్ స్వర సహ-స్థాపకుడు, జర్నలిస్ట్ శుభ్రాంశు చౌదరి మాట్లాడుతూ గిరిజన సముదాయాలను సాధికారత చేయడంలో సిటిజన్ జర్నలిజం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ది హిందూ ప్రిన్సిపల్ కరెస్పాండెంట్ అప్పల నాయుడు ప్రసంగిస్తూ గిరిజన సమస్యలపై తన విశ్లేషణను పంచుకున్నారు. గిరిజన సముదాయాలు మరియు ప్రధాన ప్రవాహ సమాజం మధ్య గల అంతరాన్ని తగ్గించేందుకు బాధ్యతాయుతమైన విలేఖరిత్వం అవసరమని ఆయన నొక్కిచెప్పారు. మీడియా ఎథిక్స్, పాలసీ ఫ్రేమ్ వర్క్స్, డిజిటల్ వేదికల పాత్ర తదితర అంశాలపై మేధోమథన చర్చలు నిర్వహించారు. గిరిజన దృక్పథాలకు ప్రధాన ప్రవాహ మీడియాలో సమానమైన ప్రాతినిధ్యం అందించేందుకు మీడియా నిపుణులు, అకడమీషియన్లు, విద్యార్థులు సంయుక్తంగా పని చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. గిరిజన విశ్వవిద్యాలయం అధ్యాపకులు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## నూతన విద్యా విధానానికి అనుగుణంగా క్లస్టర్ స్థాయి సమావేశాలు.





**నరసన్నపేట ఫిబ్రవరి 15 మేజర్ న్యూస్ :**

: నరసన్నపేట మండలంలోని బొరిగివలస, నరసన్నపేట (బోర్డు), సత్యవరం, మడపాం, ఉర్లాం, బాడాం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ఆవరణలో క్లస్టర్ స్థాయి స్కూల్ సమావేశాలను ప్రధానోపాధ్యాయుల అధ్యక్షతన మండల విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణలో శనివారంనిర్వహించారు. ఈ సమావేశాలకు సమగ్ర సర్వ శిక్ష అధికారి నలినీకాంత్ హాజరయ్యారు. ఉపాధ్యాయులు నూతన విద్యా విధానానికి తగినట్లుగా మారుతున్న కాలానుగుణంగా ఎలా బోధించాలో పాఠశాల సముదాయ కార్యక్రమంలో మండలంలోని పాఠశాలల ఉపాధ్యాయులకు మధ్యాహ్నం ఒంటిగంట నుండి ఐదు గంటల వరకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఒకటి వ తరగతి నుండి 10వ తరగతి వరకు బోధించు అన్ని తరగతుల ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. విద్యార్థులలో విద్యా ప్రమాణాలు, సామర్థ్యాలు పెంపొందించడం పాఠశాలలను బలోపేతం చేయడం తదితర అంశాలపై తర్ఫీదునివ్వడానికి ఈ క్లస్టర్ స్థాయి సమావేశాలని ఏర్పాటు చేయడం జరిగిందని మండల విద్యాశాఖ అధికారులు ఉప్పాడ శాంతారావు పేడాడ దాలినాయుడు తెలియజేశారు . పాఠశాల సముదాయంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు రిసోర్స్ పర్సన్ లుగా వ్యవహరించారు. నరసన్నపేట మండలంలో మొత్తం ఆరు పాఠశాలల సముదాయాలు ఏర్పాటు చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్లస్టర్ కాంప్లెక్సు లు ఏర్పాటుచేసి మండల పరిధి లోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయులకు ఇంటరాక్టివ్ ప్లాన్ ప్లాట్ ద్వారా శిక్షణను ఇచ్చారు. ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మండలంలోని అందరు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర సాధనకు పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాల కృషి.

**పలాస,ఫిబ్రవరి 15,మేజర్ న్యూస్.**



పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో "కళాశాల స్వచ్ఛత కార్యవర్గం"వారి ఆధ్వర్యంలో ప్రతినెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.ఆ దిశగా ఫిబ్రవరి నెల మూడవ శనివారం కళాశాల ప్రాంగణంలో తడి చెత్త,పొడి చెత్త మరియు హానికర చెత్తను కలపకుండా వేరు చేయాలని, తడి చెత్తకు ఆకుపచ్చ చెత్తకుండీను,పొడి చెత్తకు నీలం రంగు చెత్తకుండీ లను అలాగే గృహాలు నుండి వెలువడు హానికర చెత్తను ఎరుపు రంగు చెత్తకుండీలో వేయాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె వెంకటలక్ష్మి విద్యార్థులకు అవగాహన కల్పించారు.విద్యార్థులు గడపగడపకు వెళ్లి ఈ విషయాన్ని ప్రజలకు విశదీకరించారు.స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞను విద్యార్థులు,అధ్యాపకులు మరియు అధ్యాపకేతర సిబ్బందిచే ఎస్ ఏ ఎస్ ఏ కోఆర్డినేటర్ డాక్టర్ పి మధు చేయించారు.

## చెత్త నుంచి సంపద సృష్టిపై
# దృష్టి సారించాలి

**పారిశుధ్య వివరాలు యాప్ నందు నమోదుకావాలి**

**జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్**





**పార్వతీపురం, ఫిబ్రవరి 15మేజర్ న్యూస్**

: జిల్లాలో గృహాల నుంచి సేకరిస్తున్న చెత్త నుంచి సంపదను సృష్టించే దానిపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. తడి,పొడి చెత్తలను వేరుచేసి,వర్మికం పోస్టుల ద్వారా సంపద సృష్టించే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. దీనికి ఈఓపీఆర్డీలు, పంచాయతీ సెక్రటరీలు బాధ్యత వహించాలని కలెక్టర్ సూచించారు. పట్టణ, గ్రామాల్లో చేపట్టిన పారిశుధ్య వివరాలను యాప్ నందు నమోదుకావాలని అన్నారు. యాప్ నందు పారిశుధ్య వివరాలు నమోదు చేయకపోయినా, పారిశుధ్య పనులు చేపట్టకపోయినా సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. శనివారం స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివాస్, ఎంఎస్ఎంఈల సర్వేపై కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్మికంపోస్టుకు జిల్లాలో మంచి గిరాకీ ఉందని, అటువంటి వర్మికంపోస్టును చెత్త నుంచి తయారు చేయవచ్చన్న సంగతిని కలెక్టర్ గుర్తు చేశారు. ఇప్పటికే కొన్ని గ్రామాల్లో కంపోస్టులను ఏర్పాటుచేసి సంపదను సృష్టిస్తున్నారని, అదేవిధంగా వీలైనన్ని సంపద కేంద్రాలను ఏర్పాటుచేసుకో గలిగితే గ్రామాల పారిశుధ్యంతో పాటు ఆదాయం లభిస్తుందని తెలిపారు. అనంతరం ఎంఎస్ఎంఈల(సూక్ష్మ,చిన్న మరియు మధ్య తరహా సంస్థలు) సర్వే గురించి మాట్లాడుతూ సర్వేను సకాలంలో పూర్తిచేయాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. ప్రతి సచివాలయ పరిధిలో రోజుకు కనీసం ఐదు ఎం.ఎస్.ఎం.ఈల సర్వే చేయాలని లక్ష్యాలను నిర్దేశించడం జరిగిందని, ఆ దిశగా సర్వే పూర్తిచేయాలని కలెక్టర్ తేల్చిచెప్పారు. ఈ విషయంలో సంబంధిత అధికారులను సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లాలని, ఎంపీడీఓలు, మునిసిపల్ కమిషనర్లు ప్రతి రోజూ పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, మునిసిపల్ కమిషనర్ సిహెచ్. వెంకటేశ్వర్లు, డ్వామా పథక సంచాలకులు కె.రామచంద్రరావు, జిల్లా పంచాయతీ అధికారి టి.కొండలరావు, పరిశ్రమల కేంద్రం జిల్లా మేనేజర్, ఎంపీడీఓలు, మునిసిపల్ కమిషనర్లు, ఈఓపీఆర్డీలు,పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ సహాయకులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 16వ తేదీన నర్సీపట్నం సబ్ స్టేషన్ పరిధిలో వ్యవసాయ విద్యుత్తు సరఫరా సమయం మార్పు .

**వి.డి.వి.రామకృష్ణా రావు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆపరేషన్, ఏ.పి.ఈ.పి.డి.సి.ఎల్ ...**

**నర్సీపట్నం ఫిబ్రవరి 15 మేజర్ న్యూస్:**




నర్సీపట్నం 132 కె.వి. పాయకరావుపేట - పెద్దాపురం లైనులో మరమ్మత్తుల కారణంగా ఫిబ్రవరి 16 తేదీ 132 కె.వి. నర్సీపట్నం సబ్ స్టేషన్ నుండి విద్యుత్ సరఫరా అయ్యే ప్రాంతాలలో నర్సీపట్నం, గొలుగొండ, నాతవరం, మాకవరపాలెం, రోలుడిగుంట, కోటవురట్ల మండలాలు మరియు కొత్తకోట సబ్ స్టేషన్ పరిధిలోని వ్యవసాయ విద్యుత్ వినియోగదారులకు సరఫరా వేళల్లో మార్పులు ఉంటాయి అని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామకృష్ణ తెలిపారు. ఈ రెండు రోజుల్లో రాత్రి ఒంటి గంట నుండి ఉదయం 7 గంటల వరకు, మరల సాయంత్రం 5 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు త్రీ ఫేజ్ విద్యుత్ సరఫరా ఇవ్వడం జరుగుతుంది. కావున వినియోగదారులు పైన తెలిపిన సమయాల్లో మార్పును గమనించి విద్యుత్ శాఖకు సహకరించవలసిందిగా.రామకృష్ణా రావు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, విజ్ఞప్తి చేశారు

రైతు నమోదు కార్యక్రమం ప్రతి ఒక్కరు భాగస్వామ్ కావాలి వ్యవసాయ అధికారి వి వెంకటయ్యరామభద్రపురం మేజర్ న్యూస్ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన రైతు నమోదు కార్యక్రమంలో రైతులందరూ భాగస్వామ్ కావాలని మండల వ్యవసాయ అధికారి వి వెంకటయ్యసూచించారు మండల వ్యవసాయ కార్యాలయంలో శనివారం రైతుల నుంచి బయోమెట్రిక్ వేయించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటినుంచి పీఎం కిసాన్ వడ్డీ లేని రుణాలు ఇన్పుట్ సబ్సిడీ వంటి కార్యక్రమాలు రైతులు అందాలంటే తప్పనిసరిగా వన్ బి ఆధార్ కార్డు ఫోన్ నెంబర్ లింక్ అయ్యి బయోమెట్రిక్ వేయించుకోవాలని ఆయన సూచించారు దీని కోసం ప్రభుత్వం రైతుల కోస%శీ% యూనిక్ ఐడికార్డు జనరేట్ చేస్తుందని ఈనెల 25వ తేదీలోగా రైతు సేవా కేంద్రాల్లో రైతు తమ పేర్లు నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు దీనిపై ఇప్పటికే గ్రామాల్లో విస్తుతంగా ప్రసారం నిర్వహిస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో సిబ్బంది కొండలరావు రైతుల పాల్గొన్నారు

## వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి.

**డిఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో హెల్మెట్లపై అవగాహన ర్యాలీ**






**నర్సీపట్నం ఫిబ్రవరి 15 మేజర్ న్యూస్:**

నర్సీపట్నంలో శనివారం డిఎస్పీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో హెల్మెట్ల పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఇటీవల కాలంలో ప్రమాదాలు జరిగినప్పుడు హెల్మెట్ ధరించకపోవడం వలన చాలామంది దుర్మరణం చెందారని డిఎస్పి శ్రీనివాసరావు తెలిపారు. హెల్మెట్ ధరిస్తే ప్రాణాలు కాపాడుకోవచ్చని తెలియజేస్తూ. సీఎంఆర్ సహకారంతో పట్టణ సీఐ గోవిందరావు, రూరల్ సీఐ దేవతమ్మ, ఎస్ఐలు, సిబ్బంది నర్సీపట్నం పట్టణ పోలీస్ స్టేషన్ నుంచి సీఎంఆర్ షాపింగ్ మాల్ సిబ్బందితో కలసి పెద్దబొడ్డేపల్లి జంక్షన్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. రోడ్డు ప్రమాదంలో తమను తాము రక్షించుకోవడానికి ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని డిఎస్పీ అన్నారు. హెల్మెట్ ధరిస్తే ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాపాయస్థితి నుండి తప్పించుకోవచ్చని వివరించారు . అవయవాల్లో వేటికైనా ప్రమాదం జరిగినప్పుడు వైద్యం పొందవచ్చని తల పగిలిపోతే ప్రాణాలు కాపాడడం కష్టమని ఆయన తెలిపారు. తల పోతే మరొక తల పెద్ద దానికి వీలులేని పరిస్థితిని ప్రతి ఒక్కరు గమనించి హెల్మెట్ ప్రతి ఒక్కరు ధరించాలని కోరారు ఈ బైక్ ర్యాలీ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిని దర్జాగా
# కబ్జా చేసిన వ్యక్తిపై క్రిమినల్ కేసు?



**రావికమతం ఫిబ్రవరి 15 మేజర్ న్యూస్:**

ఎటువంటి అనుమతులు లేకుండా వ్యవసాయ భూమిని లే అవుట్ గా మార్చడంతోపాటు పక్కనే ఉన్న ప్రభుత్వ భూమిని ఆక్రమించిన వ్యక్తిపై క్రిమినల్ కేసుకు సిఫారసు చేశామని తాహసిల్దార్ బి. వెంకటరమణ శనివారం తెలిపారు.గుడ్డిప రెవెన్యూ పరిధి సర్వే నంబరు 44,45 లో అగనంపూడి కి చెందిన భూ స్వామి గుడ్డిప రెవెన్యూ పరిధిలో 14 ఎకరాల జరాయితి భూమిని కొనుగోలు చేసి దీనిని ఎటువంటి అనుమతులు లేకుండా లేఅవుట్ గా మార్చారని తమ విచారణలో తేలిందన్నారు.గొంప ఎంపీటీసీ గెంజి సూర్యనారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివాదాస్పద భూమిని పరిశీలించగా అక్రమ లేఔట్ తో పాటు పక్కన ఉన్న సుమారు 5 ఎకరాల గయ్యాలు (ప్రభుత్వ భూమి) ఆక్రమించుకున్నట్లు సర్వేలో వెల్లడైందని తెలిపారు. భూమి స్వరూపాన్ని మార్చడం,ప్రభుత్వ భూమిని ఆక్రమించుకోవడం నేరంపై అగనంపూడికి చెందిన భూ స్వామి పై కేసు నమోదు చేయాలని రావికమతం ఎస్సై కు సిఫారసు చేసామని తాసిల్దార్ తెలిపారు.

## మెడల్స్ సాధించిన హెూంగార్డును సన్మానించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ గోవిందరావు.

**నర్సీపట్నం ఫిబ్రవరి 15 మేజర్ న్యూస్:**



ఆంధ్ర ప్రదేశ్ బాక్సింగ్ అసోసియేషన్ వారి ఆధ్వర్యం లో వైజాగ్ లో ఈనెల 11%ఱ%12 న రైల్వేస్ స్టేడియంలో జరిగిన రాష్ట్ర స్థాయి మహిళా బాక్సింగ్ ఛాంపియన్షిప్ టోర్నమెంట్ లోఅనకాపల్లి జిల్లా నర్సీపట్నం బాక్సింగ్ నింజాస్ అకాడమీ లో శిక్షణ పొందిన బాక్సర్ చక్రాంతి రోహిణి 80 కేజీలు విభాగం లో తృతీయ స్థానం బ్రాంజ్ మెడల్ గెలుపొందింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పట్టణ పోలీస్ స్టేషన్లో సర్కిల్ ఇన్స్పెక్టర్ గోవిందరావు రోహిణి ఘనంగా సత్కరించారు. ఈమె స్థానిక నర్సీపట్నం పోలీస్ స్టేషన్ లో పోలీస్ హెూమ్ గార్డ్ గా విధులు నిర్వహిస్తుంది స్పోర్ట్స్ లో ఇది వరకు సబ్ జూనియర్ కేటగురిలో 2019 సంవత్సరం లో మెడల్స్ కూడా సాధించింది అని నింజాస్ అకాడమీ తెలిపింది . కొన్ని నెలల నుండి మరలా బాక్సింగ్ శిక్షణ ప్రారంభించి సీనియర్ మహిళా విభాగం లో మెడల్స్ సాధించింది అని తెలిపారు. ఈమెను సర్కిల్ ఇన్స్పెక్టర్ గోవిందరా శాలువాతో సత్కరించారు ఈమెకు వెలగా నారాయణ రావు గారు స్పోర్ట్స్ కిట్ ను అందించి అభినందించారు . సీనియర్ కోచ్ యర్ర శేఖర్ మాట్లాడుతూ తక్కువ సమయంలో బాగా శిక్షణ తీసుకుంది అని ఈమె తదుపరి నేషనల్స్ కి కూడా పాల్గొనేలా ట్రైనింగ్ చేస్తుందని తెలిపారు.

## చోద్యం పాఠశాలలో జరిగిన సంఘటనపై బాధ్యులైన
# వారిపై చర్యలు తీసుకోవాలి .

**నర్సీపట్నం ఫిబ్రవరి 15 మేజర్ న్యూస్:**

ప్రజా సంకల్ప వేదిక ( హెచ్ ఆర్) రాష్ట్ర డైరక్టరు మాట్లాడుతూ అనకాపల్లి జిల్లా చోద్యం జిల్లాపరిషత్తు హైస్కూల్ బాలికలు పై జరిగిన లైంగిక వేదింపులు ఘటనలో బాధ్యులైన పి ఈ టి పైన బాధ్యులైన ప్రతి ఒక్కరి పైన అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలని ప్రజా సంకల్ప వేదిక హ్యూమన్ రైట్స్ రాష్ట్ర డైరెక్టర్ బిపి మహేశ్వర రావు ఒక ప్రకటన లో డిమాండు చేసారు.

నేటి సమాజంలో గురువులు పట్ల ఉన్న గౌరవం వెల కట్టలేనిదని అటువంటి సమాజంలో గురువువే బాలికలపట్ల ప్రవర్తించిన తీరు బాద కరమన్నారు. కొన్ని చోట్ల విధ్యార్థుల పట్ల కొంత మంది ఉపాధ్యాయులు ప్రవర్తించిన తీరు గురువుల జాతికే చెరగని మచ్చ అని ఆవేదన వ్యక్తం చేసారు. కొంతమంది ఉపాధ్యాయులు విద్యర్థులను బావి భారత పౌరులుగా తేల్చిదిద్ది సమాజానికి అందిస్తున్నారని తల్లిదండ్రులు కంటే గుడవులనే ఎక్కువుగా ఆరాధిస్తారు అటువంటి వారి పై కొద్ది మంది చేస్తున్న ఘటనలు పై సిగ్గుచేటు. చోద్యం జడ్పీ స్కూలు ఎంఈఓ విచారణ జరిపారని విచారన వాస్తవం అని దృవీకరించి జిల్ల విద్యా శాఖాధికారికి నివేదిక అందించారని తక్షణమే బాధ్యులయిన ఉపాధ్యాయుల పై క్రమ శిక్షణ చర్యలు చేపట్టి ఇటు వంటి సంఘటనలు జరుగకుండా చూడాలని మహేశ్వర రావు కోరారు.

## స్కూల్ కాంప్లెక్స్ స్థానంలో క్లస్టర్ విధానం.!

**సి.డి గ్రూపు విద్యార్థులకు డెమో క్లాసులు ఎంఇఓ చంద్ర శేఖర్.!**



**మెరకముడిదాం ఫిబ్రవరి 15 మేజర్ న్యూస్.**

మండలంలో మెరకముడిదాం ఉత్తరావల్లి, గరుగుపల్లి, బిల్లలవలస, గర్భాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో శనివారం క్లస్టర్ విధానం లో సమావేశం ను నిర్వహించారు. ఇంతవరకు ఉన్న స్కూలు కాంప్లెక్స్ విధానమునకు స్వస్తి పలికి క్లస్టర్ విధానమును నూతనంగా తీసుకు వచ్చినట్లు మండల విద్యాశాఖ అధికారి చంద్రశేఖర్ తెలియజేశారు. ఈ క్లస్టర్ విధానంలో మధ్యాహ్నం ఒంటిగంట నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు మాత్రమే ఇకపై సమావేశాలు జరుపుతారని తెలిపారు. వెనుకబడి ఉన్న సి, డి గ్రూప్ విద్యార్థుల కొరకు ప్రత్యేకంగా డెమో క్లాసులను ఐ.ఎఫ్ పి ద్వారా లు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం 117 జీవో పైన, అభ్యాసన స్థాయిలను పెంపొందించడం పైన సమావేశంలో చర్చించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో నూతన విద్యా విధానంపై పాఠశాల విద్యాశాఖ కమిషనర్ వారు ప్రారంభ ఉపన్యాసము చేసినట్లు తెలియజేశారు.

## పేదల ఆకలి తీరుస్తున్న అమృత హస్తం

**చీపురుపల్లి, ఫిబ్రవరి 15 మేజర్ న్యూస్:**



మానవీయతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆసుపత్రిలో ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించడం హర్షణీయమని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ సుధీర్ అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో జూనియర్ సహాయకులుగా పనిచేస్తున్న లోగిస శ్రీనివాసరావు తన తండ్రి లోగిస రాములు మాజీ ఎంపీటీసీ తృతీయ వర్ధంతి సందర్భంగా ఆసుపత్రిలో రోగుల సహాయకులకు శనివారం ఉచితంగా అన్నదాన ప్రసాదం అందజేశారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సుదీర్ చేతులమీదుగా అన్నదాన కార్యక్రమం నిర్వహించగా ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ నాయక్, మోహన్ రావు, సంస్థ నిర్వాహకులు, అన్నదాత శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## పేదల ఇల్లుపై కూటమి ప్రభుత్వం కక్ష మాజీ ఎమ్మెల్యే సంబంగి వెంకట చిన్న అప్పలనాయుడు



**రామభద్రపురం మేజర్ న్యూస్**

కూటమి ప్రభుత్వం అధికారులు నాయకులు పేదల ఇళ్లపై కక్ష కట్టి పేదల సొంతింటి కలను దూరం చేయడానికి ప్రయత్నిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే సంబ%శీ%గి వెంకట చిన్న అప్పలనాయుడు మండిపడ్డారు స్థానిక మండల వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో ఎంపీపీ చొక్కాపు లక్ష్మణరావు తో శనివారం విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఒక కొత్త ఇల్లు ఇవ్వ పోగ గత వైసిపి ప్రభుత్వం లో మంజూరైన ఇల్లు నిర్మాణాలు ప్రారంభించిన ఇల్లు పట్టాలు రద్దుకు కుట్ర పందుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు పేదలకు ఇచ్చిన ఇల్లు పట్టాల్లో ఇచ్చిన తేదీ 24 నెలలోపు నిర్మానించకపోవచ్చునని అధికారులు సంతకాలు చేసి ఇచ్చారని ఇప్పుడు సమయం ఉంటుండగా రద్దు చేయాలని అధికారులు పై అత్యుత్సాహం చూపుతున్నారని వారిపై పేదల పక్షాన కోర్టుకు వెళ్లేందుకు వెనకాడ బోమన్నారు చేతిలో డబ్బులు లేక పేదలు ఇబ్బందిపడి ఇల్లు ప్రారంభించక పోతే వారి వద్ద నుంచి లాక్కుంటామని బెదిరించడం మంచి పద్ధతి కాదని అన్నారు పేదల యొక్క ఉసురు తగులుతుందని అన్నారు అధికారం శాశ్వతం కాదని అతి ఉత్సాహం చూపుతున్న అధికారులపై మూల్యం చెల్లించుకోక తప్పదని అన్నారు కూటమి ప్రభుత్వం నాయకులుదమ్ముంటే భూమిని కొనుగోలు చేసి కొత్తగా ఇంటి స్థలాలు మంజూరు చేయాలని సవాల్ ఇసిరారు సంబంధం లేని గృహ నిర్మాణ అధికారులు అతి ఉత్సాహం చూపుతున్నారని అధికారం శాశ్వతంగా ఒకరు వద్ద ఉండ పోదని గుర్తుపెట్టుకోవాలని అన్నారు పేదల మేడ పై కత్తి పెట్టకుండా ప్రభుత్వం పునర్ ఆలోచించాలని హితువు పలికారు ఈ కార్యక్రమంలో మండల జేసీసీ కన్వీనర్ చింతల సింహాచలం నాయుడు మండల పార్టీ ఉపాధ్యక్షులు ద్రు పైడిరాజు వైసిపి నాయకులు కనిమేరక అప్పారావు పెద్దింటి కృష్ణమూర్త?

## శ్రీరామ ఆలయ శంకుస్థాపన కార్యక్రమంలో జనసేన ఇంచార్జ్ ప్రవీణ్ కుమార్.



**నరసన్నపేట ఫిబ్రవరి 15 మేజర్ న్యూస్ :**

నరసన్నపేట నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ బలగ ప్రవీణ్ కుమార్ కరడిసింగి జగన్నాధపురం లో నిర్మిస్తున్న శ్రీ సీతా సమేత కోదండ రాముని ఆలయ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజలంతా ఆధ్యాత్మిక భావనలతో కలిసిమెలిసి జీవించాలని, రామాలయ నిర్మాణం గ్రామీణ ప్రాంతాలలో దైవత్వాన్ని దైవప్రీతిని పెంచుతుందని ఈ సందర్భంగా ప్రవీణ్ అన్నారు. సారవకోట మండలం కరడసింగి జగన్నాథ పురం గ్రామ కూటమి నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

## చెత్తతో ఇంటి వద్దే సంపాదన: ఎంపీడీవో



**చీపురుపల్లి ఫిబ్రవరి 15 మేజర్ న్యూస్:**

ఇంటి బయట పారబోసే తడి, పొడి చెత్త తో ఇంటి వద్దనే సంపాదన సృష్టించవచ్చని ఇన్చార్జ్ ఎంపీడీవో ఇప్పలవలస సురేష్ అన్నారు. శనివారం స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివాస్ కార్యక్రమం లో భాగంగా చీపురుపల్లి మేజర్ పంచాయతీ పరిధిలో పాత ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఇళ్లలో నివసిస్తున్న వారికి తడిచెత్త – పొడి చెత్త పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ ద్వారా అందజేస్తున్న ప్రత్యేక బుట్టలలో తడి చెత్త పొడి చెత్త లను నిల్వ చేసుకోవాలని ఆయన సూచించారు. నిల్వ చేసుకున్న చెత్తల ద్వారా సేంద్రీయ ఎరువును తయారు చేసుకుని ఇళ్లల్లోనే కూరగాయలను పెంపుదల చేసుకోవచ్చని వివరించారు. కార్యక్రమం లో జిల్లా రిసోర్స్ పర్సన్ సుప్రియ, ఎస్ బి ఎం ఆర్ సి లక్ష్మణ, శానిటరీ ఇన్స్పెక్టర్ వేణు గోపాల్, నాశక రాము, గ్రామపంచాయతీ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

## పోలీసుల ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్రా - స్వచ్ఛ దివాస్

**చీపురుపల్లి ఫిబ్రవరి 15 మేజర్ న్యూస్ :**



పరిసరాల పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్సై ఎల్ దామోదర్ రావు ఆధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో పాడుబడిన భవనాల సమూహంలో పేరుకుపోయిన చెత్త చెదారాలను పోలీస్ సిబ్బంది తొలగించారు. స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆత్మ రక్షణ కోసం కరాటే అవసరం



**చీపురుపల్లి ఫిబ్రవరి 15 మేజర్ న్యూస్:**

ఆత్మ రక్షణ కోసం కరాటే విద్యను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవడం వలన శారీరిక దృఢత్వాన్ని పెంచుకోగలుగుతారని వైసీపీ జిల్లా ప్రచార అధ్యక్షులు వలి రెడ్డి శ్రీనివాస నాయుడు అన్నారు. శనివారం తన ఇంటివద్ద కరాటే విద్యార్థులకు గ్రేడింగ్ బెల్టులు, ధ్రువపత్రాలను వలిరెడ్డి శ్రీనివాసనాయుడు అందజేశారు. చీపురుపల్లికి చెందిన కరాటే విద్యార్థులు రాజాం పట్టణం మార్కెట్ ప్రాంగణంలో నిర్వహించిన కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ లో ప్రతిభను కనబరిచారు. పట్టణానికి చెందిన శేఖర్ కరాటే అకాడమీకి సంబంధించిన విద్యార్థులను ఆయన ప్రశంసించారు. పోటీల్లో నజీర్, భాష, రాహుల్, నితీష్, ప్రశాంత్, సోమనాథ్, ప్రణీత్ పాల్గొని పథకాలు సాధించారు. బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ ని రాజాం కరాటే అకాడమీ ఫౌండర్ సీనియర్ మాస్టర్ ఆర్ శివ నిర్వహించారు. ఈ బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ లో చీపురుపల్లి విద్యార్థులు సాధించిన పథకాలను, గ్రేడింగ్ బెల్టులు ఈ కార్యక్రమంలో ఇప్పిలి గోవింద, జుజ్జురు వర్మ, ప్రభాత్ కుమార్, శేఖర్ మాస్టర్, వెంకీ, మహంతి మురళి, దబ్బాడ ఆనంద్ పాల్గొన్నారు.

# గొలుగొండ మండలంలో చోద్యం

## హైస్కూల్ విద్యార్థినిల పై లైంగిక వేధింపులు పై

## డిఇఓ గిడ్డిఅప్పారావు నాయుడు విచారణ .



గొలుగొండ ఫిబ్రవరి 15 మేజర్ న్యూస్:

గొలుగొండ మండలం పాఠశాల పిఈటి టీచర్ నిర్వహకంపై సంచలనం రేకెత్తించింది. కంచె చేను మేసినట్లు బాధ్యతగల ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ విద్యార్థిని విద్యార్థుల భవిష్యత్తు కాపాడాల్సిన ఉపాధ్యాయుడే విద్యార్థినిల పట్ల అసభ్య ప్రవర్తనతో ఉపాధ్యాయ వృత్తికి మచ్చ తెచ్చారు. సంఘటన జరిగి కొద్దిరోజుల అయినప్పటికీ హెచ్ఎం మరియు ఇతర ఉపాధ్యాయులు గోప్యగా ఉంచి సమస్యను కత్తిపుచ్చడానికి వ్యవస్థలను మేనేజ్ చేసే ప్రయత్నం చేశారు. సంఘటన వివరాలు కలెక్టర్ దృష్టికి వెళ్లడంతో వ్యవహారం బయటపడింది గొలుగొండ మండలంలో చోద్యం జడ్పీ హైస్కూల్లో జనవరి 28 తేదీన తమిళనాడు రాష్ట్రంలో లంగిడి స్పోర్ట్స్ కు చోద్యం జడ్పీ హైస్కూల్ నుండి ఆరుగురిని విద్యార్థినిలు ఐదుగురు మగ విద్యార్థులు ను పీఈటి కే నూకరాజు తమిళనాడు రాష్ట్రానికి ఆటల పోటీకి తీసుకొని వెళ్ళినాడు అక్కడ విద్యార్థిని లపై అసభ్య అసభ్య ప్రవర్తన చేసి లైంగిక వేధింపులకు పాల్పడినాడని విద్యార్థినిలు వాలి తల్లిదండ్రులకు తెలియపరిచినరని వారి యొక్క తల్లిదండ్రులు స్కూల్ హెచ్ఎం కి తెలియపరచగా ఈ విషయంపై స్థానిక ఎంఈఓ సత్యనారాయణ విచారణ చేయగా విచారణలో విద్యార్థినిలు భయభ్రాంతులకు గురై విచారణలో సరైన సమాచారం ఇవ్వకపోవడం ఈ విషయం అనకాపల్లి జిల్లా కలెక్టర్ వారికి తెలియడంతో వెంటనే కలెక్టర్ డీఈవో అప్పారావు నాయుడు సీఈవో వెంకటేశ్వరరావు విచారణకు ఆదేశాలు జారీ చేశారు శనివారం ఉదయం తొమ్మిది గంటలకి డీఈవో అప్పారావు నాయుడు సీఈవో వెంకటేశ్వరరావు ముందుగా హెచ్ఎం విచారణ చేయగా తరువాత ఎంఈఓ ని విచారణ చేసి తరువాత విద్యార్థిని తల్లిదండ్రులను విచారణ చేశారు ఆ తర్వాత విద్యార్థినిలు విచారించి విచారణంతరం విద్యార్థినిపై ఎటువంటి లైంగిక వేధింపులు జరిగినట్లు రుజువైతే స్కూల్ టీచర్ల చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు విచారణలో పి ఈ టి టీచర్ కే నూకరాజును నోటీసు జారీ చేశారు. విచారణలో నేరం జరిగినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటారని ఈ నివేదికను తయారుచేసి కలెక్టర్ గారికి పంపిస్తామని డిఇఓ అప్పారావు నాయుడు విలేకరులకు తెలియపరిచారు. ఈ విచారణ భాగంగా గొలుగొండ మండల ఇద్దరు ఎంఈఓ లు జడ్పీ హైస్కూల్ హెచ్ఎం సీఈవో వెంకటేశ్వరరావు పాల్గొన్నారు

# గంజాయి అక్రమ రవాణా

## నలుగురు నిందితులు అరెస్ట్.

### సుమారు 12 కిలోల గంజాయి స్వాధీనం. కాశీబుగ్గ డిఎస్పీ వెంకట అప్పారావు.



పలాస,ఫిబ్రవరి 15,మేజర్ న్యూస్.

పలాస రైల్వేస్టేషన్ కేంద్రంగా రెండు వేర్వేరు కేసులలో అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్న నలుగురు నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి 11.567 కిలోల గంజాయి,నాలుగు సెల్ ఫోన్లు,మూడు వేల రూపాయలు నగదును స్వాధీనం చేసుకోవడం జరిగిందని కాశీబుగ్గ డిఎస్పీ వి.వెంకట అప్పారావు తెలిపారు.ఈ మేరకు కాశీబుగ్గ పోలీసు స్టేషన్ లో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు.మొదటి కేసులో ఒడిస్సా గంజాం బురయ్ సహదాన్ గ్రామానికి చెందిన బిక్రమ్ మండల్,సునందనసబర్లు అక్రమ రవాణా చేసేందుకు రెండు బ్యాగులలో నాలుగు ప్యాకెట్లు 8.457 కిలోలు గంజాయితో పలాస రైల్వే స్టేషన్ కు వెళుతుండగా వారిని కాశీబుగ్గ సిఐ పి.సూర్యనారాయణ పట్టుకుని గంజాయిని స్వాధీనం చేసుకున్నామన్నారు.మరొక కేసులో హైదరాబాద్ కు చెందిన గంగపైన ఉదయకుమార్, ఒరిస్సా రాయఘడ బ్లాక్ గండహతి గ్రామానికి చెందిన గౌరవ్ పారిదాలు 3.110 కిలోల గంజాయిని ముంబాయి ప్రాంతానికి అక్రమంగా రవాణా చేసేందుకు పలాస రైల్వేస్టేషన్ లో సిద్ధపడుతుండగా వారిని కాశీబుగ్గ సిఐ పి.సూర్యనారాయణ అరెస్టు చేసి వారి వద్ద నుంచి గంజాయిని స్వాదీనం చేసుకున్నామన్నారు.ఈ రెండు కేసులలో గంజాయి పండించిన వారు,కొనుగోలు చేసిన వారు, విక్రయించిన వ్యక్తులుగా ఉన్న గంజాం జిల్లా బుర్రాయ్ వహడా గ్రామానికి చెందిన కార్మిమాన్, ముంబాయికి చెందిన జాఫర్, హైదరాబాద్ కు చెందిన మెయిన్,చింటూ,నందు,ఒరిస్సా కు చెందిన సబీర్లు పరారీలో ఉన్నారని వారిని పట్టుకోవాల్సి ఉందన్నారు.పట్టుబడిన నలుగురు నిందితులను పలాస కోర్టులో హాజరు పరిచామన్నారు.గంజాయి రవాణా,విక్రయాలలో ఎటువంటి సమాచారం ఉన్న పోలీసులకు తెలియజేయాలని కోరారు.గంజాయి రహిత రాష్ట్రం కావాలని, అందుకు గాను తమ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు గంజాయి అక్రమరవాణాపై గట్టి నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని డిఎస్పీ వెంకట అప్పారావు స్పష్టం చేశారు.ఈ సమావేశంలో కాశీబుగ్గ సీఐ పి.సూర్యనారాయణ, పోలీసు సిబ్బంది ఉన్నారు.

# ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని పూజలు



రణస్థలం, ఫిబ్రవరి 16, మేజర్ న్యూస్ :

రణస్థలం మండలం చిన లంకపేట గ్రామం లో నిర్మించిన శ్రీ రామ ఆలయ ప్రారంభ మరియు ప్రత్యేక పూజ కార్యక్రమం లో దేవుని ప్రార్థిస్తూ ప్రతి ఒక్క గ్రామంలో రామాలయం ఉండాలని ఆ రాముడు కరుణ పంచాయతీ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే ఎన్ ఈ ఆర్ తనయుడు తేజ బాబు మరియు ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు మరియు రణస్థలం సర్పంచ్ పిన్నింటి వెంకట బానోజీ నాయుడు ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని దేవుని వేడుకున్నారు. ఈ కార్యక్రమం లో ఎంపిటిసి ప్రతినిధి మజ్జి వెంకటరమణ , కరిమిజ్జి భాస్కర్ రావు వాల్ రమణ పంపు రెడ్డి అప్పలనాయుడు, జనసేన సువ్వాడ రామారావు, గారువార్డ్ మెంబర్లు, చెన్నారావు, సీతారాం, అప్పారావు, రామారావు, కెల్లా లక్ష్మనాయుడు, పిన్నింటి రమణ, గ్రామ ప్రజలు, గోవిందా, ఆలయ కమిటీ సిబ్బంది, యువత, పెద్దలు పూజా కార్యక్రమం అనంతరం భక్తులకు భోజన ఏర్పాటు చేశారు. ఆలయ పూజలను సన్మానించారు

# స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ పై అవగాహన:

## ఎంపీడీఒ జి. భాస్కరరావు.!




మెరకముడిదాం ఫిబ్రవరి 15 మేజర్ న్యూస్.

ప్రతీ ఒక్కరూ స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ దిశగా అడుగులు వేయాలని మెరకముడిదాం మండల పరిషత్ అభివృద్ధి అధికారి గొర్లె. భాస్కరరావు ప్రజలును కోరారు. స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ స్వచ్ఛ దివస్ కార్యక్రమమును పురస్కరించుకొని ఉదయం 10 గంటలకు మండలంలో అన్ని పంచాయతీలలోనూ తడి చెత్త, పొడి చెత్తను వేరు చేయడంపై ఇంటింటా అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఎంపీడీఒ భాస్కరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎంపీడీఒ మండల హెడ్ క్వార్టర్ మెరకముడిదాం లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణ కాలుష్యమును నివారించుటకు గ్రామాలలోని ప్రతి ఒక్కరూ వ్యర్థ పదార్థాల నిర్వహణలో భాగస్వామ్యం కావాలని కోరారు. చెత్తను రోడ్లపైన, వీది కాలువలపై వేయడం చటరీత్యా నేరమన్నారు. ప్రతి ఇల్లు తడి చెత్తను, పొడి చెత్తను వేరు చేసి పంచాయతీలో గ్రీన్ అంబాసిడర్లకు అందించాలని కోరారు. తడి చెత్తను పొడి చెత్తను విభజించేటప్పుడు కుళ్లిపోయే స్వభావం కలవాటిని తడి చెత్తగాను, కుల్లని స్వభావం కల పదార్థములను పొడి చెత్త గాను వేరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఒ తో పాటు మండల పంచాయతీ విస్తరణ అధికారి, ఆర్ డబ్ల్యు ఎస్ ఏ.ఈ శివకుమార్, కోఆర్డినేటర్ చుక్క శివ తదితరులు పాల్గొన్నారు.

# 50 కిలోల భారీ కేకును కట్ చేసిన గున్నారెడ్డి

## ఫోటో: అభిమానులతో కలిసి కేకును కట్ చేస్తున్న గున్నారెడ్డి




పూసపాటిరేగ, ఫిబ్రవరి15, మేజర్ న్యూస్:

మండలంలోని వెల్లూరు పంచాయతీ చెందిన జనసేన నాయకుడు దారపు రామగున్నారెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే లోకం నాగ మాధవి జన్మదిన వేడుకలు కిలుగుపేట గ్రామంలో గున్నారెడ్డి స్వగృహంలో శనివారం ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే లోకోనాగమాధవి జన్మదినని పురస్కరించుకొని 50 కిలోల భారీ కేక ను ఏర్పాటు చేశారు. ఈ భారీ కేక్ తో ఎమ్మెల్యే లోకం నాగ మాధవి తో పాటు జనసేన అధినేత, ఉపముఖ్యమంత్రి అయిన పవన్ కళ్యాణ్, నియోజకవర్గ జనసేన నేత అయిన లోకం ప్రసాద్ ముఖచిత్రాలతో కేకు ఏర్పాటుకు ఆకర్షణీయంగా నిలిచింది.. ఈ భారీ కేకును జనసేన నాయకుడు దారపు గున్నారెడ్డి తన సతీమణి అయిన మాజీ సర్పంచ్ దారపు అచ్చియ్యమ్మతో కలిసి కట్ చేశారు. భారీ కేకును కోత కోసే సమయంలో జై జనసేన, ఎమ్మెల్యే నాగ మాధవి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ అభిమానులు, కార్యకర్తలు నినాదాలు చేశారు. ఎమ్మెల్యే లోకం నాగమధుడు జన్మదిన వేడుకలకు విచ్చేసిన వారందరికీ జనసేన నాయకుడు గున్నారెడ్డి మిఠాయిలను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ డైరెక్టర్ దారపు అప్పలసూరి రెడ్డి, కిలుగు సత్తిరెడ్డి, పంచాయతీకి చెందిన కార్యకర్తలు, అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# ఆంజనేయ స్వామికి పూజలు

ఆమదాలవలస రూరల్, ఫిబ్రవరి 15, మేజర్ న్యూస్



ఆమదాలవలస మండలంలోని బెలమాం పంచాయతీ లొద్దలపేట గ్రామంలో 22 అడుగుల అభయాంజనేయ స్వామికి ఆలయ నవమి వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు.ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తులు అధిక సంఖ్యలో ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామానికి చెందిన రాధాకృష్ణ శ్యామల దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించారు. మధ్యాహ్నం జరిగిన అన్న సమారాధన కార్యక్రమంలో గ్రామానికి చెందిన భక్తులతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత తోనే ఆరోగ్యం



పూసపాటిరేగ, ఫిబ్రవరి 15, మేజర్ న్యూస్

: పరిసరాల పరిశుభ్రత తోనే ఆరోగ్యాన్ని సాధించవచ్చునని ఎంపీడీవో రాధిక అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా పూసపాటిరేగలో ఎంపీడీవో రాధిక సహచర అధికార సిబ్బందితో కలిసి పారిశుధ్య కార్యక్రమంలో పాల్గొన్నారు. పూసపాటిరేగ ప్రధాన వీధిలో పరిసరాలను పరిశుభ్రం చేయడంతో పాటు స్థానికులకు అవగాహన కల్పించారు. తడి పొడి చెత్త వేరువేరుగా సేకరించి సేకరించిన చెత్త వలన ఎరువులను తయారు చేసే విధానాన్ని కూడా స్థానికులకు అవగాహన కల్పించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు సురక్షిత జలాలు వలన కూడా సంపూర్ణమైన ఆరోగ్యాన్ని సాధించవచ్చునన్న విషయాన్ని ఎంపీడీవో రాధిక స్థానికులకు వివరించే ప్రయత్నం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ విస్తరణ అధికారి జ్ఞానేశ్వర్ రావు, పీహెచ్సీ వైద్యాధికారి రాజేష్ వర్మ, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ కోటదుర్గ అమ్మవారిని దర్శించుకున్న ఆర్టీసీ రీజనల్ చైర్మన్

పాలకొండ, మేజర్ న్యూస్



శ్రీ కోటదుర్గ అమ్మ వారిని ను ఏపిఎస్ ఆర్టీసీ విజయనగరం రీజనల్ చైర్మన్ దొన్ను దొర దర్శించుకున్నారు. ఈయన కు ఆలయప్రధాన అర్చకులు దార్లపూడి లక్ష్మీ ప్రసాద్ శర్మ ప్రత్యేక పూజాలు నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఏపీఎస్ఆర్టీసీను ఉన్నత శిఖరాలకు తీసుకెళ్తాను అన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీకి చెందిన అనిల్, నవీన్ జనసేన నాయకులు పాల్గొన్నారు

# కొవ్వాడలో ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



పూసపాటిరేగ, ఫిబ్రవరి 15, మేజర్ న్యూస్:

మండలంలోని కొవ్వాడ అగ్రహారం పంచాయతీలో ఎమ్మెల్యే లోకం నాగ మాధవి జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. జనసేన నాయకుడు, సర్పంచ్ అయిన కోట్ల రఘు దివ్యాంగులతో కలిసి భారీ కేక్ ను కట్ చేశారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే మాధవమ్మకు సంపూర్ణ ఆరోగ్యం ఇవ్వాలని, నియోజకవర్గం రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా నెల్లిమర్ల నిలవాలని పార్టీ కార్యకర్తల సమక్షంలో పలువురు నినాదాలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు సందర్భంగా సర్పంచ్ కోట్ల రఘు మిఠాయిలను పంచిపెట్టారు. ఈ జన్మదిన వేడుకలకు భారీ ఎత్తున యువకులతో పాటు కార్యకర్తలు తరలివచ్చారు.

# కొట్టక్కి హైవే రోడ్డు ప్రక్కనున్న సుమారు 10 కోట్లు విలువ చేసే చెరువు కబ్జాను అడ్డుకోవాలి:

బొబ్బిలి ఆర్డిఓ కి సిపిఎం వినతిపత్రం:



బొబ్బిలి నియోజకవర్గం రాంబద్రపురం మండలం కొట్టక్కి రెవెన్యూ రాయపూర్ హైవే రోడ్డు పక్కన ఉన్న సర్వే నంబర్ 431-5 సుమారు ఎకరా కోనేరును కబ్జా చేసి ఆక్రమించుకుంటున్నారు. గత సంవత్సరం ఇదే చెరువు పై ఆక్రమణకు గురవుతుందని ఎమ్మార్వో ఆర్డీవో కలెక్టర్ ఆఫీస్ గ్రీవెన్స్కు కొంతమంది ఫిర్యాదు చేయగా రాంబద్రపురం ఎమ్మార్వో ఆక్రమణ చేసేవాళ్లపై క్రిమినల్ కేసులు పెడతామని ఒక నోటీసు ఇచ్చారు. సంవత్సరం తిరక్క ముందే ఈ చెరువు ను గ్రావెల్తో కప్పేసి అమ్ముకోవడానికి ప్రయత్నం చేస్తున్నారని సిపిఎం పార్టీ బొబ్బిలి నియోజకవర్గం నాయకులు పి. శంకర్రావు ఎస్. గోపాలు, యుగంధర్ బలస శ్రీను, సురేష్ ఆర్డీవో గారికి వినతి పత్రం ఇస్తూ తెలిపారు. ఈ కబ్జాలో సుమారు కోటి రూపాయల వరకు చేతులు మారినట్టు తెలుస్తున్నదని అన్నారు. సంబంధించిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కేసులు పెట్టాలని సిపిఎం పార్టీగా డిమాండ్ చేస్తున్నాం. క్రిమినల్ కేసులు పెడతామన్న రెవిన్యూ అధికారులు గత రెండు రోజుల నుంచి లారీలతో కంకర్ మట్టి వేసి కప్పేస్తుంటే రెవెన్యూ అధికారులు పోలీసు యంత్రాంగం ఏం చేస్తుందని అన్నారు. చెరువులను బంధలను కోనేరులను రక్షించాల్సిన రెవిన్యూ అధికారులు అవినీతికి పాల్పడుతున్నారని జిల్లా కలెక్టర్ గారు జోక్యం చేసుకొని రాంబద్రపురంలో జరుగుతున్న ఈ చెరువు కబ్జాను అడ్డుకోవాలని కోరారు.

# ఉపాధి పనులు ను పరిశీలిస్తున్న ఎంపీడీఓ భాస్కర రావు.!

మెరకముడిదాం ఫిబ్రవరి 15 మేజర్ న్యూస్.



గొట్టిపల్లి పంచాయితీలో కొండ నుంచి రామరాజ చెరువు ఫీడర్ ఛానల్ ఉపాధి హామీ పనులు ను మెరకముడిదాం మండల పరిషత్తు అభివృద్ధి అధికారి గొర్లె. భాస్కర రావు శనివారం పరిశీలించారు. 2.30 వేల రూపాయల అంచనా విలువతో చేపట్టిన చానల్ పనులు పనితీరును ఆ శాఖ ఈ.సి నరేంద్ర తో కలిసి మస్తరు వెరిఫికేషన్ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. వేతనదారులు కు గిట్టుబాటు వేతనం అందేలా ఫీల్డ్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్ మోటివేషన్ చేయాలని సూచించారు. ముందుస్తు కొలతలు ఇచ్చి వేతన దారులతో కొలతల సరిపడే పని చేయించే బాధ్యతను ఫీల్డ్ అసిస్టెంట్ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ భాస్కర రావు, ఈ.సి అల్లెన. నరేంద్ర కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ అప్పల నాయుడు పాల్గొన్నారు.

# పది విద్యార్థులు ఒత్తిడికి గురి కావొద్దు



బాడంగి,ఫిబ్రవరి15 , మేజర్ న్యూస్:

పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాయబోతున్న విద్యార్థులు ఒత్తిడికి గురి కాకుండా చదవాలని ఈ మేరకు పదవ తరగతి విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదివితే మంచి ఫలితాలు వస్తాయని ఉమ్మడి విజయనగరం జిల్లా గురుకుల పాఠశాల కో ఆర్డినేటర్ రూపవతి అన్నారు శనివారం ఆమె బాడంగి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల మరియు కళాశాల ను పరిశీలించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయులు అందరూ విద్యార్థులకు సహకరించాలని నాణ్యమైన విద్యను అందించి విద్యార్థులలో ఉన్న సందేహాలను వెంటనే నివృత్తి చేయాలని ఆమె సూచించారు విద్యార్థులంతా చదువుతో పాటు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ఆమె అన్నారు గురుకులంలో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు పాఠశాలను పరిశుభ్రం చేయడమే కాకుండా పాఠశాల ఆవరణలోమొక్కలను కూడా ఆమె నాటారు గురుకుల పాఠశాల లో 5వ తరగతికి మరియు ఇంటర్మీడియట్లో ప్రవేశాలకు వచ్చేనెల 6వ తేదీ చివరి తేదీ అని ఆసక్తి ఉన్న విద్యార్థులు దరఖాస్తులు ఆన్లైన్ ద్వారా చేసుకోవచ్చని ఆమె అన్నారు కార్యక్రమంలో ఆమెతోపాటు ప్రిన్సిపాల్ కె ఎం పి నారాయణ రావు మరియుపాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ప్రజాదర్బార్ లో ప్రజల నుంచి వినతులు వెల్లువ

లక్కవరపుకోట ఫిబ్రవరి)



శృంగవరపుకోట నియోజకవర్గ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ఆధ్వర్యంలో శనివారం ఎల్ కోట పార్టీ ఆఫీస్ లో నిర్వహించిన గ్రీవెన్స్ డే ఎమ్మెల్యేకి తమ సమస్యలను విన్నపించుకోవడానికి పెద్ద ఎత్తున ఐదు మండలాల ప్రజలు తరలి వచ్చారు శృంగవరపుకోట నియోజకవర్గ ప్రజా సమస్యల కోసం.నియోజకవర్గ ఎమ్మెల్యే లిశ్రీమతి కోళ్ల లలిత కుమారి ప్రజల సమస్యల పరిష్కార దిశగా...ఓ సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టగా దర్బార్ లో ఎస్.కోట,వేపాడ, ఎల్.కోట,కొత్తవలస,జామి మండలాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని... ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకొని వారి సమస్యలను నేరుగా.ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడం జరిగింది . ప్రజల నుంచి వినతలు స్వీకరించిన ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమార్ సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి తక్షణమే వారి సమస్యల కోసం పరిష్కారం చూపునున్నట్లు తెలియజేశారు. ప్రజా దర్బార్ లో భాగంగా పెద్ద ఎత్తున హాజరైన ప్రజలు పెన్షన్స్, కొత్త రేషన్ కార్డులు, హౌసింగ్ స్కీం,ఇళ్ల స్థలాలు,రోడ్డు నిర్మాణాలు, ఎలక్ట్రికల్ మరియు ఇతరితర సమస్యలను 100 కి పైగా సమస్యలను అర్జీ రూపంలో ఎమ్మెల్యే గారికి స్వయంగా ప్రజలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి రాయవరపు చంద్రశేఖర్, మండల పార్టీ అధ్యక్షులు జిఎస్ నాయుడు,చొక్కాకుల మల్లునాయుడు,రాష్ట్ర వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ మాకిరెడ్డి లక్ష్మి మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొనడం జరిగింది.